నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 27 అక్టోబర్ 2025 16 పేజీలు


# గుట్టు విప్పేదేప్పుడో..!

- పక్కదారి పట్టిన వందల కోట్ల రూపాయల ధాన్యం
- డిఫాల్ట్ మిల్లులకే తిరిగిధాన్యం కేటాయింపులు
- కోట్లు మింగి ఏళ్లు గడుస్తున్నా.. పట్టించుకోని అధికారులు..
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో సుమారుగా 843 కోట్లుకు గండి
- టెండర్ ధాన్యం ప్రభుత్వానికి ఇప్పట్లో చేరేనా
- డిఫాల్ట్ మిల్లుల గుట్టు బయటపెట్టడంలో సివిల్ సప్లై శాఖ విఫలం

2 లో



యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

ఉమ్మడి నల్గొండ జిల్లాలో సివిల్ సప్లై శాఖ నిరక్ష్యంల్ల, కొంతమంది రైస్ మిల్లర్ల మోసాలు కలిసి ప్రభుత్వ ఖజానాకు భారీ గండిని తెచ్చాయి. వందల కోట్లు విలువైన ధాన్యం రికవరీ లేకుండా పోయింది. ఇప్పటికే డిఫాల్ట్ మిల్లులకే తిరిగి ధాన్యం కేటాయిం పులు జరగడం ప్రజల్లో ఆగ్రహానికి కారణమవుతోంది. ధాన్యం మింగి ఏళ్లు గడిచిపోతున్న అక్రమార్కుల నుంచి మిల్లుల్లో మాయం చేసిన కోట్లాది రూపాయల విలువ చేసే ధాన్యాన్ని రికవరీ చేయడంలో సంబంధిత శాఖ అధికారులు తీవ్ర నిరక్ష్యంల్ల చూపుతున్నారు.



- ఫిర్యాదులు చేస్తే ఇబ్బందులు సృష్టిస్తున్న డెలివరీ బాయ్స్
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న పౌరసరఫరాల శాఖ అధికారులు
- డెలివరీ బాయ్స్‌తోనే దందా చేయిస్తున్న ఏజెన్సీలు

# గ్యాస్ డెలివరీలో నిలువు దోపిడి

గృహా అవసరాలకు ఉపయోగించే గ్యాస్ సరఫరాలో నిలువు దోపిడి తీవ్ర సమస్యగా మారుతోంది. స్థానికులు ఫిర్యాదు చేసినప్పటికీ, డెలివరీ బాయ్స్ నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, పౌరసరఫరాల శాఖ అధికారులు కూడా పరిస్థితిని పట్టించుకోకుండా, చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12.94 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. గ్యాస్ కనెక్షన్ లబ్ధిదారులకు 71 గ్యాస్ ఏజెన్సీల ద్వారా సరఫరా జరుగుతుంది.

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

2లో





- వరి కోతలకు అడ్డంకిగా మారిన వర్షం.. నేలకొరిగిన వరి పైర్లు..
- ఆరని వరి పొలాలు.. కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం
- ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ధాన్యం ఆరబెట్టే యంత్రాలు మంజూరు

# అన్నదాత అతలాకుతలం



ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : ఈ ఏడాది ఆశించిన స్థాయికి మించి వర్షాలు కురిసాయి. రాష్ట్రవ్యాప్తంగానే ఈ వానాకాలం అధిక వర్షాపాతం నమోదైంది. జూలై మాసం నుండి ప్రతినెల ఇప్పటివరకు వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. మధ్యలో కొన్ని రోజులు తెరపిస్తూ మధ్య మధ్యలో వరుసగా రెండు, మూడు రోజులు వర్షాలు కురుస్తుండటంతో అధిక వర్షపాతం నమోదయింది. దీంతో రైతులు ఎంతో సంతోషంగా వానాకాలం వరి సాగుకు శ్రీకారం చుట్టారు. నాట్లు వేసిన తర్వాత కొంత యూరియా కొరత ఏర్పడ్డప్పటికీ ఆ తర్వాత యూరియా కొరత నుంచి రైతులు బయటపడ్డారు. ప్రభుత్వము ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సరిపడా యూరియా అందించేలా చర్యలు తీసుకోవడంతో రైతులు ఉపశమనం పొందారు. ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు, బావులు నిండడంతోపాటు భూగర్భ నీటిమట్టం పెరగడంతో రైతులు ఎంతో సంతోషపడి అదునులో వరి నాట్లు వేసి ఆశించిన పంట దిగుబడి పొందవచ్చని ఆశించారు. కానీ తీరా పంట చేతికొచ్చే సమయానికి వర్షాలు కురుస్తుండడంతో రైతులు అయోమయంలో పడ్డారు.

2లో

# గ్యాస్ డెలివరీలో నిలువు దోపిడి

## ఫిర్యాదులు చేస్తే ఇబ్బందులు సృష్టిస్తున్న డెలివరీ బాయ్స్

## చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న పౌరసరఫరాల శాఖ అధికారులు

## డెలివరీ బాయ్స్ తోనే దందా చేయిస్తున్న ఏజెన్సీలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** గృహా అవసరాలకు ఉపయోగించే గ్యాస్ సరఫరాలో నిలువు దోపిడి తీవ్ర సమస్యగా మారుతోంది. స్థానికులు ఫిర్యాదు చేసినప్పటికీ, డెలివరీ బాయ్స్ నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారని, పౌరసరఫరాల శాఖ అధికారులు కూడా పరిస్థితిని పట్టించుకోకుండా, చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12.94 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. గ్యాస్ కనెక్షన్ లబ్ధిదారులకు 71 గ్యాస్ ఏజెన్సీల ద్వారా సరఫరా జరుగుతుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 20 గ్యాస్ ఏజెన్సీలో ఉండగా ఇందులో ఐఓసీఎల్ 13, హెచ్పీసీఎల్ 3 ,బీపీసీ ఎల్ 4 ఏజెన్సీలు ఉన్నాయి. వీటి ద్వారా రెండు లక్షల 97 వేల,487 కనెక్షన్లకు గ్యాస్ సరఫరా జరుగుతుంది. ప్రస్తుతం జిల్లాలో 23,322 సిఎస్ఆర్ కనెక్షన్లు, 1,85,070 డొమెస్టిక్ కనెక్షన్లు, 2391 కమర్షియల్ కనెక్షన్లు, 53920 దీపం కనెక్షన్లు ,13,777 ఉజ్వల కనెక్షన్లు ఉన్నట్లు సమాచారం. అదే సూర్యాపేట జిల్లాలో సుమారుగా 4.5 లక్షలు, నల్గొండ జిల్లాలో 4.97 గ్యాస్ కనెక్షన్లు ఉన్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే వాస్తవం గా గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్ ధర రూ.907 రూపాయల 50 పైసల చొప్పున వినియోగదారులకు పంపిణీ చేయాల్సి ఉండగా ఒక్కొక్క సిలిండర్‌కు అదనంగా 100 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్న సంఘటన సైతం లేకపోలేదు. వినియోగదారులను నిలున దోచుకుంటున్న అక్రమార్కులపై పౌరసరఫరాల శాఖ స్పందించి ఏ మేరకు కళ్లెం వేస్తుందో వేచి చూడాల్సిందే.

### ఏజెన్సీల భాగస్వామ్యంతోనే దోపిడి ...

కొంతమంది ఏజెన్సీ నిర్వాహకులు డెలివరీ బాయ్స్ తో మమేకం అయ్యి, నిబంధనలకు విరుద్ధంగా ముక్కు పిండి ప్రభుత్వం నిర్దేశించిన రేట్లు అధిగమిస్తూ వినియోగదారుల నుంచి అందిన కాడికి దోచుకుంటున్నారన్న ఆరోపణ సైతం లేకపోలేదు. ప్రధానంగా ఈ పరిస్థితి వలిగొండ ,,చౌటుప్పల్ ,రామన్నపేట, వలిగొండ, బోనగిరి, ఆలేరు, యాదగిరిగుట్ట, మోట కొండూరు, ఆత్మకూరు ,సంస్థాన్ నారాయణపురం తుర్కపల్లి, బొమ్మల రామారం తదితర మండలాల్లో డోర్ డెలివరీ గ్యాస్ సరఫరా లో అధిక మొత్తంలో డబ్బులు గుంజుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఐదు



కిలోమీటర్లు దాటితేనే.. గ్యాస్ సిలిండర్లకుఅదనంగా వసూలు చేయ వద్దని ఏజెన్సీలకు చెబుతున్నట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు పేర్కొం టున్నారు. సిలిండరు డెలివరీ పరిధి ఐదుకిలోమీటర్ల లోపు ఉంటే ఉచితమే నని, పైసా కూడాఅదనంగా చెల్లించాల్సిన అవసరం లేదంటున్నారు. ఐదు నుంచి 30 కిలోమీటర్ల వరకైతే రూ.10 మాత్రమే అదనంగా వసూలు చేస్తారని తెలిపారు. ఏజెన్సీలు, సిబ్బంది వినియోగదారులను ఇబ్బంది పెట్టకూడదని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామనిఅధికారులు వివరించారు. చోద్యం చూస్తున్న అధికారులు.. గోదాం నుంచివినియోగదారుడి ఇంటి వరకు సిలిండరును చేర్చి,ఖాళీ సిలిండరును మళ్లీ గోదాంలో చేర్చేందుకు గానుప్రతి ఏజెన్సీకి సదరు కంపెనీలు రవాణా ఛార్జీలుచెల్లిస్తాయి. ఆ మొత్తాన్ని సిబ్బందికి ఇచ్చి, ఎమ్మార్పీకే సిలిండర్లను సరఫరా చేయాల్సినబాధ్యత ఆయా ఏజెన్సీలదే. అయితే కంపెనీలిచ్చి రవాణా ఛార్జీలను ఏజెన్సీలు వాడేసు కుంటున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి.ఏజెన్సీలు తమకు జీతం ఇవ్వడం లేదని, వినియోగదారుల నుంచే వసూలు చేసుకోవాలంటున్నారని కొంత మంది డెలివరీ బాయ్‌లు బాహాటంగానే పేర్కొంటుండడం గమనార్హం. పోచం పల్లి మండలం లోని ఒక వినియోగదారుడు గ్యాస్ సిలిండర్ కు అదనంగా వంద రూపాయలు వసూలు చేస్తుంటే ఏకంగా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించడంతో అందుకు సంబంధించిన గ్యాస్ డెలివరీ బాయ్ నుంచి ఏకంగా గుడ్ వీల్ గా 1500 రూపాయలను ఫోన్ పే చేసి బ్రతిమలాడుకోవడం పట్ల స్థానికంగా ఏ స్థాయిలో డబ్బులు అదనంగా వసూలు చేస్తున్నారో స్పష్టం అవుతుంది.. ఇది ఇలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లాలో గ్యాస్ ను సరఫరా చేసే కొన్ని ఏజెన్సీ నిర్వాహకులు ముక్కు పిండి జబర్దస్తీగా అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆ శాఖ అధికారుల దృష్టికి వెళ్లిన పట్టించుకోవడంలేదని పలువురు వినియోగదారులు ఆరోపిస్తున్నారు.

# అన్నదాత అతలాకుతలం

మొదటిపేజీ తరువాయి

గత నాలుగు రోజులుగా జిల్లాలో పలు చోట్ల వర్షం కురవడంతో వరి పైర్లు నేలకొరిగాయి. వరి పొలాల్లో వర్షపు నీరు చేరింది. పొలాలన్నీ తడిగా ఉన్నాయి. వరి కోతలు కోసే పరిస్థితి లేకుండా పోయింది. రైతులు ఎక్కువగా యంత్రాలను వినియోగిస్తూ వ్యవసాయ పనులు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. యంత్రాలు ప్రస్తుతము వరి పొలాల్లోకి వెళ్ళలేని పరిస్థితి ఏర్పడింది. వర్షపు నీటితో తడిగా ఉండటంతో యంత్రాలు దిగబడతాయి. దీంతో రైతులు వరి కోతలు ప్రారంభించలేని స్థితి ఏర్పడింది. గత మూడు నాలుగు రోజులుగా ఎండ కూడా ఆశించిన స్థాయిలో లేదు. తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. చలి పెరిగింది. దీంతో వరి పొలాలు ఆరడం లేదు. వరి కోతలు ముందుకు సాగడం లేదు. అన్నదాత అయోమయంలో పడ్డారు. వర్షాలకు వరి పైర్లు నేలకొరిగాయి. ధాన్యపు గింజలు తడిసి దెబ్బతింటున్నాయి. దీంతో రైతులకు ఏమీ పాలు పోని పరిస్థితి నెలకొంది. కొద్దిగా వరి పొలాలు ఆరగానే తిరిగి వర్షం పడటంతో యధా పరిస్థితి నెలకొంటుంది. వరి కోతలు ముందుకు సాగడం లేదు. జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడిసి ముద్దయింది. అధికారులు అన్ని రకాల చర్యలను తీసుకుంటున్నప్పటికీ అకస్మాత్తుగా వచ్చిన వర్షానికి ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది. జిల్లాలో 4.80 లక్షల ఎకరాలలో వరి సాగు చేశారు. పది రోజులుగా వరి కోతలు కొనసాగుతున్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చేరుతుంది. కొన్నిచోట్ల ఊరి పేర్లు కోత దశలో ఉన్నాయి. రెండు మూడు రోజుల్లో వరి కోతలు ప్రారంభించేందుకు సిద్ధమవుతుండగా వర్షాలు కురవడంతో ఆటంకం కలిగింది.

రోజు విడిచి రోజు జిల్లాలో పలుచోట్ల వర్షాలు కురుస్తుండడంతో పొలాలు ఆరడం లేదు. యంత్రాలను ఉపయోగించే పరిస్థితి లేకుండా పోయింది. ఆరబెట్టే అవకాశం లేదు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ఆరబెడదాం అనుకున్న వర్షం కురుస్తుండడంతో పరిస్థితులు అనుకూలంగా లేవు. దీంతో అన్నదాత ఆందోళన చెందుతున్నారు. అన్నదాత అతలాకుతలం అవుతున్నారు. వరి కోతలతో పాటు పత్తితీత పనులు కూడా నిలిపివేశారు. జిల్లాలో 92000 ఎకరాల్లో పత్తి సాగు చేశారు. సుమారు 7. 36 లక్షల క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. వర్షాలకు పత్తి తడిసి రంగు మారడంతో రైతులు ఇంట్లోనే ఉంచుతున్నారు. కూలీల కొరతతో పత్తి సేకరణ ఆలస్యం అవుతుంది. సూర్యాపేట జిల్లాలో ఆరు సిసిఐ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బాలెంల, తిరుమలగిరి లో మూడు, హుజూర్నగర్ లో రెండు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాలలో పత్తి కొనుగోలు చేస్తారు. కపాస్ కిసాన్ యాప్ లో పత్తి పంట వివరాలు నమోదు చేసుకుంటేనే కొనుగోలు వేసుకునే అవకాశం ఉంటుంది. పత్తికి మద్దతు ధర కూడా ప్రభుత్వం ప్రకటించింది. ఇది ఇలా ఉండగా వర్షాలకు వరి పైర్లు నేలకోరిగా యి. చేతికొచ్చిన ధాన్యం లో ప్రేమ శాతం నిబంధనల ప్రకారం లేదు. దీంతో రైతులు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక తేమ సమస్యకు చెక్కు పెట్టేందుకు ప్రభుత్వము ధాన్యాన్ని ఆరబెట్టేందుకు యంత్రాలను ఉమ్మడి నల్గొండ జిల్లాకు మంజూరు చేసింది. ఈ యంత్రాలతో ధాన్యాన్ని ఆరబెట్టవచ్చు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. నియోజకవర్గానికి ఒక ప్యాడి డ్రయ్యర్ యంత్రాలను కేటాయించారు. కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని ఆరబెట్టి తేమను తగ్గించడానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ ప్యాడి డ్రయ్యర్ లు ఉపయోగపడతాయి. ఆయా నియోజకవర్గాల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాల యాల్లో ఈ యంత్రాలను అందుబాటులో ఉంచారు. మొదటిసారిగా ప్రయో గాత్మకంగా ఈ యంత్రాలను వినియోగిస్తున్నారు. విజయవంతంగా కొనసాగితే వచ్చే సంవత్సరం నుండి అన్ని ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు, ఐకెపి కేంద్రాల నిర్వాహకులే నేరుగా ఈ యంత్రాలను కొనుగోలు చేసుకునే వెసులుబాటు కల్పించనున్నారు. ఐకెపి కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురాగానే 17!! కన్నా ఎక్కువ తేమ ఉందని కేంద్రాల నిర్వహకులు ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదు. దీంతో సమస్యలు ఏర్పడుతున్నాయి.

సమస్య పరిష్కారం నిమిత్తం మార్కెటింగ్ శాఖ ప్రయోగాత్మకంగా ఈ వానాకాలం సీజన్లో నియోజకవర్గానికి ఒక ప్యాడీ డ్రైయర్ లు పంపిణీ చేశారు. ఒక్కొక్క యంత్రం విలువ రూ. 13.50 లక్షలు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వారు దాన్యం తేమశాతాన్ని పరిశీలించుకునే అవకాశం ఈ యంత్రం ద్వారా కల్పించారు. వారు కోరితే తేమ పరిశీలించేందుకు యంత్రాలను ఉచితంగా ఇస్తారు. యంత్రాలకు టైర్లు ఉంటాయి. ఈ క్రమంలో ట్రాక్టర్ తొట్టి మాదిరిగా తగిలించుకొని కావాల్సిన చోటికి వెళ్లవచ్చని అధికారులు పేర్కొన్నారు. విడతకు 50 బస్తాల ధాన్యాన్ని ఈ యంత్రం ఆరబెడుతుంది. ధాన్యాన్ని ఈ యంత్రంలో పోయడానికి అరగంట ఆరబెట్టేందుకు గంట సమయం ఆరబెట్టిన తర్వాత ధాన్యాన్ని బయటకు తీసి బస్తాలలో నింపటానికి మరో అరగంట మొత్తంగా రెండు గంటల సమయం పడుతుంది అని అధికారులు తెలిపారు. ఈ యంత్రానికి 10 లీటర్ల డీజిల్ అవసరమవుతుంది. రైతులే భరించాల్సి ఉంటుంది. 50 బస్తాల ధాన్యం ఆరబెట్టేందుకు రైతుకు వెయ్యి రూపాయల వరకు ఖర్చు వస్తుందని అధికారులు తెలిపారు. యంత్రాల నిర్వహణకు మార్కెటింగ్ శాఖ ఉద్యోగులు బాధ్యత తీసుకుంటారు. రైతులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు ధాన్యం ఆరబెట్టే యంత్రాలు ఎంతగానో ఉపయోగపడతాయి. యంత్రాలను ఉపయోగించు కోవాలని అధికారులు రైతులకు సూచిస్తున్నారు.

# గుట్టు విప్పేదేప్పుడో..!

## పక్కదారి పట్టిన వందల కోట్ల రూపాయల ధాన్యం

## డిఫాల్ట్ మిల్లులకే తిరిగిధాన్యం కేటాయింపులు

## కోట్లు మింగి ఏళ్లు గడుస్తున్నా.. పట్టించుకొని అధికారులు..

## ఉమ్మడి నల్గొండ జిల్లాలో సుమారుగా 843 కోట్లుకు గండి

## టెండర్ ధాన్యం ప్రభుత్వానికి ఇప్పట్లో చేరేనా

## డిఫాల్ట్ మిల్లుల గుట్టు బయటపెట్టడంలో సివిల్ సప్లై శాఖ విఫలం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** ఉమ్మడి నల్గొండ జిల్లాలో సివిల్ సప్లై శాఖ నిరక్ష్యం, కొంతమంది రైస్ మిల్లర్ల మోసాలు కలిసి ప్రభుత్వ ఖజానాకు భారీ గండిని తెచ్చాయి. వందల కోట్లు విలువైన ధాన్యం రికవరీ లేకుండా పోయింది. ఇప్పటికే డిఫాల్ట్ మిల్లులకే తిరిగి ధాన్యం కేటాయింపులు జరగడం ప్రజల్లో ఆగ్రహానికి కారణమవుతోంది. ధాన్యం మింగి ఏళ్లు గడిచిపోతున్న అక్రమార్కుల నుంచి మిల్లుల్లో మాయం చేసిన కోట్లాది రూపాయల విలువ చేసే ధాన్యాన్ని రికవరీ చేయడంలో సంబంధిత శాఖ అధికారులు తీవ్ర నిరక్ష్యం చూపుతున్నారు. ముచ్చటగా మూడేళ్లు గడిచిపోతున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, నల్గొండ జిల్లాలో వందల కోట్ల విలువచేసే టెండర్ ధాన్యాన్ని మింగిన రైస్ మిల్లర్ల నుంచి రికవరీ చేయడంలో అధికార యంత్రాంగం నిరక్ష్యం చూపుతుందన్న ఆరోపణలు ఒకవైపు వెలువెత్తుతున్న తరుణం లోనే అవే మిల్లులకు ప్రస్తుతం కొనుగోలు చేస్తున్న ఖరీఫ్ ధాన్యాన్ని ఎగుమతి చేసేలా సంబంధిత అధికారులు మిల్లుల ట్యాగింగ్ లు చేస్తున్నారన్న ఆరోపణలు గుప్పుమం టున్నాయి . 2022 23 రబీ సీజన్ లో ప్రభుత్వం వేలం వేసిన వేల కొద్దీ మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మింగిన మిల్లర్ల నుంచి ధాన్యాన్ని రికవరీ చేయడంలో అధికారులు నిరక్ష్య ధోరణి అవలంబి స్తుండడంతో ప్రభుత్వ ఖజానాకు వందల కోట్ల రూపాయల ఆదాయం గండి పడ్డట్లయింది. ప్రభుత్వం తరఫున టెండర్ ద్వారా మిల్లులకు కేటాయించిన ధాన్యం ఇప్పటికీ తిరిగి రైస్ రూపంలో ప్రభుత్వానికి చేరలేదు. ప్రతి సంవత్సరం పాత బకాయిలు వదిలేసి, కొత్త కేటాయింపులు ఇవ్వడం వల్ల మోసం చేసినవారే మళ్లీ లబ్ధిదారులు అయ్యే పరిస్థితి నెలకొంది.రికవరీ లేకుండా కొత్త కేటాయింపులు ఇవ్వడం పట్ల నిజాయితీగా ఎన్నో వ్యయ ప్రయాసల ను ఎదుర్కొంటూ ప్రభుత్వ నిర్దేశించిన గడువులోపు సీఎంఆర్ రూపకంగా బిరియాని ఇచ్చిన మిల్లర్లు జీర్ణించుకోలేకపోతున్నారు.ప్రభుత్వం రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యం, మిల్లుల ప్రాసెసింగ్ తర్వాత తిరిగి రైస్ రూపంలో ప్రభుత్వానికి చేరవలసి ఉంది. కానీ ఉమ్మడి నల్గొండ జిల్లాలో కొంతమంది మిల్లర్లు ఈ వ్యవస్థను పూర్తిగా దెబ్బతీశారు. వందల కోట్ల విలువైన ధాన్యాన్ని మింగేసి, సంవత్సరాలు గడిచినా రికవరీ జరగక పోవడం పెద్ద స్కాం వలె మారింది. ఎప్పటికప్పుడు మిల్లులపై నిఘా విజిలెన్స్ శాఖ సైతం ఏ మిల్లు ఎంత ధాన్యాన్ని మింగి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన అక్రమార్కులపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపేలా సకాలంలో నివేదికలు ఇవ్వడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.డిఫాల్ట్ మిల్లర్లకే మళ్లీ కేటాయింపులు!... యాదాద్రి జిల్లాలో సుమారుగా 32314 మెట్రిక్ టన్నులు, నల్గొండ జిల్లాలో 1,12,180మెట్రిక్ టన్నులు, సూర్యాపేట జిల్లాలో 2,38,411మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొంతమంది మిల్లరు ప్రభుత్వానికి ఎగుమతి చేయాల్సిం ది. ప్రతీ సంవత్సరం రాబడి సీజన్‌లో ప్రభుత్వం రైస్ మిల్లర్ల కు కేటాయింపులు ఇస్తుంది. కానీ గతంలో డిఫాల్ట్‌గా నిలిచిన, బకాయిలు ఉన్న మిల్లర్లకే తిరిగి కేటాయింపులు చేయడం శాఖలోని అవినీతిని బట్టబయలు చేస్తోంది. నష్టపరిచినవారే మళ్లీ లబ్ధిదారులు అన్న వ్యాఖ్య సివిల్ సప్లై శాఖపై ముద్ర వేస్తోంది. గత మూడేళ్ల క్రితం ప్రభుత్వం వేలం వేసిన ధాన్యాన్ని మింగిన మిల్లర్లకే తిరిగి ధాన్యాన్ని ఎగుమతి చేసేలా అధికార యంత్రాంగం కసరత్తు చేస్తున్న తీరు పట్ల అనేక అనుమానాలు తావిస్తున్నాయి. గత రబీ సీజన్లో బకాయి లేకుండా ఉంటే చాలు గత మూడేళ్ల కింద వందల కోట్ల విలువ చేసే ధాన్యాన్ని మింగిన మిల్లర్లకే ఎటువంటి చర్యలు లేకుండానే ధాన్యాన్ని ఎగుమతి చేశారా మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

**రికవరీ ప్రయత్నాలు కేవలం కాగితాల్లోనే...** గత 3-4ఏళ్లుగా ఈ డిఫాల్ట్ కేసులు పునరావృతమవుతున్నా, రికవరీ ప్రయత్నాలు పూర్తిగా కాగితాలకే పరిమితమయ్యాయి. మిల్లర్లపై కేసులు నమోదు చేసి, నోటీసులు ఇచ్చిన తర్వాతా వాస్తవంగా రైస్ రికవరీ లేదా ఆర్థిక వసూళ్లు జరగలేదు.ఉమ్మడి జిల్లాలో మొత్తం సుమారు 843 కోట్లు రూపాయల మేర ప్రభుత్వ ధాన్యం డిఫాల్ట్‌గా మిగిలిపోయింది.

**విచారణలు ఎక్కడ?... :** ప్రతీసారి విచారణ జరుగుతుంది, కమిటీ ఏర్పాటు చేస్తున్నామఅంటూ అధికారులు మాటలు మారుస్తూ వస్తున్నారు. కానీ ఇప్పటి వరకు ఒక్క మిల్లరిపై కూడా సంపూర్ణ రికవరీ లేదా లైసెన్స్ రద్దు జరగలేదని రైతు సంఘాల ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. ఈ మిల్లర్ల వెనుక ఉన్న రాజకీయ ఆశ్రయం వల్లే చర్యలు జరగట్లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వం రికవరీ చేయకపోవడంతో నిరక్ష్యం చూపుతుండడంతో ధాన్యా న్ని సిఎంఆర్ రూపకంగా మార్చి బియ్యాన్ని ఇవ్వాల్సిన నిజాయితీ వ్యాపారులపై ప్రభావం పడుతోంది. ప్రాసెసింగ్ ఆలస్యం కావడం వల్ల చెల్లింపులు కూడా వాయిదా పడుతున్నాయి. రైతు ధాన్యం విలువ తినేసి, కొంతమంది మిల్లర్లు లాభాలపాలవుతున్నారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్పస్వామి దేవాలయ ప్రతిష్టాపన

**మునగాల ,అక్టోబర్ 26, ప్రభాతవార్త:**

అంగరంగ వైభవంగా మండల పరిధిలోని ఆకుపాముల లో అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం భక్తి శ్రద్దల నడుమ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అయ్యప్ప మాలధరణ సభ్యులు గ్రామస్తులు నిష్ఠ,నియమ నిబంధనలతో భారీసంఖ్యలో పూజలు చేశారు. ధ్వజస్తంభన ప్రతిష్టాపన భక్తజనం అశేష సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా యజ్ఞులు హోమాలు అయ్యప్ప గురుస్వాముల ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ కార్యక్రమానికి మాజీఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేకపూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్పస్వామి ఆలయం గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందని,భక్తుల శ్రద్ధతో నిర్మితమైన ఈ



దేవాలయం గ్రామఅభివృద్ధికి కూడా దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ కేశగాని వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి,బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్,మాజీ జెడ్పిటిసి సుంకర అజయ్‌కుమార్,కందిబండ సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి చింతల శ్రీనివాసరావు,గ్రామశాఖ అధ్యక్షులు కేశగాని నాగేశ్వరరావు,నారాయణ,రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాలో నమిలవాసి అనుమానాస్పద మృతి

**రాజాపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**



రాజాపేట మండలం నమిల గ్రామానికి చెందిన అనంతోజు ప్రశాంత్ (25) జనగామ జిల్లా లింగాల గణపురం మండలం పటేల్ గూడెం సమీపంలోని చెరువులో అనుమానా స్పదంగా శవమై తేలాడు. మృతుడు అనంతోజు ప్రశాంత్ అక్క రామోజీ నవ్య జనగామ జిల్లా లింగాల గణపురం పోలీస్‌స్టేషన్ లో చేసిన ఫిర్యాదు ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి.తనకు జ్వరం రావడంతో సోదరుడు ప్రశాంత పలకరించేందుకు పటేల్ గూడెం తన ఇంటికి ఈనెల 21వ తేదీ సాయంత్రం రాగా,రాత్రి బస చేసి మరుసటి రోజు ఉదయం అదే గ్రామమైన పటేల్ గూడెంలోని సాయి కృష్ణ ఇంట్లో చోరీకి ప్రశాంతు ప్రయత్నించినట్లు తన దృష్టికి వచ్చిందని, 23వ, తేదీన గ్రామంలో పెద్దల సమక్షంలో చర్చ జరిగినట్లు, అనంతరం 25 తేది సాయంత్రం గ్రామ సమీపంలోని చెరువులో తన తమ్ముడు ప్రశాంత్ శవమై కనిపించినట్లు ఫిర్యాదులో నవ్య పేర్కొన్నారు. తన తమ్ముడు అనుమానాస్పద మృతిపై విచారణ జరపాలని ఫిర్యాదులో పేర్కొనగా లింగాల గణపురం పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఐ కే పీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**మోటకొండూర్, అక్టోబర్ 26 ,ప్రభాతవార్త:**



మోటకొండూర్ రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ, సొసైటీ ల ద్వారా సెంటర్లను ప్రారంభిస్తున్నట్లు డిఆర్‌డిఎ ఆడిషనల్ పి డి జంగారెడ్డి అన్నారు. ఆయన ఆదివారం మోటకొండూరు మండలంలోని కదిరేణిగూడెం, కొండాపురం, చామాపూర్, ఇక్కుర్తి, దిలావర్ పూర్ గ్రామాలలో ఐ కే పి ఆధ్వర్యంలో వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఎవరూ అధైర్యపడవద్దని అన్నారు వర్షాల కారణంగా పంటలకు ఆలస్యం అయిందని అయినప్పటికీని రైతులు పండించిన దాన్యం కొనుగోలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డి పి ఎం రవీందర్,ఎ పి ఎం ఆనంద్,సి సి లక్ష్మణ్,వి బి కే కావ్య,నాయకులు, రైతులు ఏనుగు అంజిరెడ్డి, పాశం తిర్మల్ రెడ్డి, వల్ల ఐల నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పర్యటనతోనైనా మండలం అభివృద్ధి జరిగేనా

**మోటకొండూర్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**

గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో మండలాల పునర్విభజన లో భాగంగా 2016 సంవత్సరంలో ఆత్మకూరు,గుండాల,ఆలేరు, యాదగిరిగుట్ట లోని కొన్ని గ్రామాలను కలుపుకోని మోటకొండూర్ మండలంగా ఏర్పాటు చేసింది. అయితే తొమ్మిది ఏళ్ళు అవుతున్నా మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించలేదు. గ్రామాలనుంచి మండలకేంద్రానికి వచ్చే లింకు రోడ్లు నిర్మించలేదు. కనీసం పాత రోడ్లను కూడా రిపేరు చేయకుండా గాలికి వదిలేసింది . కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఎట్టకేలకు మూడు కోట్ల నిధులతో మండలం ప్రజా పరిషత్, తహసీల్దార్ కార్యాలయాలకు మోక్షం ఏర్పడి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేడు భవన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారు. వంగపల్లి నుండి ఖపురాయిపల్లి వరకు,కాటపల్లి నుండి ఆలేరు వరకు డబుల్ రోడ్డుగా నిర్మాణం చేపట్టాలని మండలంలో గ్రామాలలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నాయని మండల కేంద్రానికి రావడానికి లింకు రోడ్లు అన్ని బిటీ రోడ్లుగా మార్చి అదనంగా బస్సు లను కూడా నడిచే విధంగా ఏర్పాటు చేయాలని, ఇటీవల ఏర్పడ్డ కొత్త గ్రామపంచాయతీలకు, పాత గ్రామపంచాయతీ లకు గ్రామపంచాయతీ భవనాలను నిర్మాణం చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## రక్తదానం చేసిన ఇంజ నరేష్ ను అభినందించిన ఎస్సై అనిల్

**రాజాపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**



రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఆలేరు యువజన విభాగం ఉపాధ్యక్షులు, మీడియా ఇన్చార్జి, ఇంజ ఫౌండేషన్ చైర్మన్ ఇంజ నరేష్ 16వ, సారి రక్తదానం చేయడంతో రాజపేట ఎస్సై అనిల్ కుమార్ పోలీస్ బృందం ప్రత్యేకంగా అభినందించారు. పోలీసు అమర వీరుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్లో నిర్వహించిన శిబిరంలో ఇంజ నరేష్ రక్తదానం చేయగా ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మొదటిసారిగా ఇంజ కరుణాకర్,ఇంజ నాని, ఇంజ కార్తిక్, ఇంజ సాయి లు కూడా రక్తదానం చేయగా వారిని కూడా ఎస్సై అభినందించారు.

## మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

**ఆలేరు, అక్టోబర్ 26,ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య అన్నారు. స్వచ్ఛభారత్ వేడుకలు పురస్కరించుకొని ఆదివారం ఆలేరు పట్టణంలో ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణంలో75 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎప్పటికి పర్యావరణ సమస్యల పరిష్కారానికి మొక్కలే మార్గమని,వాటి ద్వారానే ప్రాణవాయువు పెంపొందించి వాతావరణంలో సమతుల్యత సాధ్యమవు తుందని పేర్కొన్నారు.ప్రతి కార్యక్రమానికి గుర్తుగా ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటితేనే ఇంటింట చెట్టు ఊరంతా వనంగా మారుతుందని ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో పిఆర్‌టీయు జిల్లా గౌరవ అధ్యక్షులు మంద సోమరాజు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్,బజరంగ్ యూత్ అధ్యక్షులు సీసా శివస్వామి,పూల చంద్ర కుమార్, యాట సందీప్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## వ్యక్తి మృతి......

**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 26**



చెరువుగట్టు గ్రామ పరిసరాలలో గత కొంతకాలంగా నివసిస్తున్న చాకలి యాదయ్య అనే వ్యక్తి ఆదివారం తెల్లవారు ఝామున మృతి చెందారు. యాదయ్యకు సంబంధించినటువంటి కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే చెరువుగట్టు తాజా మాజీ సర్పంచ్ బాలకృష్ణ ను 9700009069 చరవాణిపై సంప్రదించి వివరాలు తెలుసుకోగలరని ఆయన కోరారు. మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు ఆయన తెలిపారు.

## పద్మ మృతి పట్ల సంతాపం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 26**



నార్కెట్‌పల్లి మండలం ఏపి లింగోటం గ్రామానికి చెందిన గంజి పద్మ అనారోగ్యంతో అకాల మరణం చెందారు.తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోళ్ళ మంజు రాజు ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపాన్ని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో నాయకులు ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థిచే మొక్కలు నాటిన వన ప్రేమికుడు సమ్మయ్య

**నెక్కొండ, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

నెక్కొండ మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల పాఠశాల ఆవరణంలో తల్లిదండ్రులు బైరు లావణ్య సుధాకర్ వారి కోరిక మేరకు విద్యార్థి బైరు రిత్విక జన్మదిన సందర్భంగా జీవశాస్త్రం సబ్జెక్టు ఉపాధ్యాయులు రాజేశ్వర్‌ల ఆధ్వర్యంలో వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య కొన్ని పండ్ల మొక్కలు కొన్ని పూల మొక్కలు విద్యార్థి రిత్వికతో ఆదివారం మొక్కలను నాటించారు. ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ కాలుష్యం నివారించి మంచి వాతావరణం అందించడం కోసం పర్యావరణం పరిరక్షణ కొరకు ప్రతి ఒక్క విద్యార్థిచే బర్తే సందర్భంగా మొక్కలను నాటాలన్నారు. నాటిన మొక్కలన్నీ కాపాడితే అవి మనల్ని రక్షి స్తాయి అన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి పట్టుదలతో విద్యను అభ్యసించి విద్యావంతులు కావాలని పేరు ప్రతిష్టలు తేవాలని భగవంతుని వేడుకొని వన ప్రేమికుడు సమ్మయ్య విద్యార్థి రిత్వికకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదినం సందర్భంగా మొక్క నాటిన రిత్వికను ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించిన వన ప్రేమికుడు సమ్మయ్యని పాఠశాల ప్రిన్సిపాల్ జి . శ్రీదేవి, ఏటీపీ రజిని, డి డబ్ల్యు రజిత, బోధన, బోధన నేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు. రిత్విక తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.


### ప్రజాప్రకటన

సర్వసాధారణులకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్లు **శ్రీ అదూరి రాజేంద్రప్రసాద్ గారు,** దిగువ పేర్కొన్న ఇంటి భూమిని కొనుగోలు చేయడంలో భాగంగా వాచిక కొనుగోలు ఒప్పందం మరియు ఎంఓయు (Agreement of Sale cum MOU) లో ప్రవేశించిరి: ఇంటినం: 5-49/1, 5-49/2, 5-49/3, సర్వే నంబరు: 169/8(P), వ్యాప్తి: 1338 గజములు, ప్రాంతం: మర్రిగూడ గ్రామము మరియు మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ, **సరిహద్దులు:** ఉత్తరం: అమ్మకందారుల ఇంటి నెంబర్ 5-49/4,5-49/5,5-49/6, దక్షిణం: నల్లపాందు, వెంకటేష్, శంకర్‌ల ఇల్లు, తూర్పు: యాదయ్య భూమి, పడమర: 100 ఫీట్లమర్రిగూడ మార్రోడ్డు, పైన పేర్కొన్న ఇంటి భూమిని, ఆమంచ రాధ గారు, (భర్తనామం: లేట్ ఆమంచ పరమేష్ గారు), ఆమంచ అభిలాష్ గారు, (పితృనామం: లేట్ ఆమంచ పరమేష్ గారు) ఆమంచ హరీష్ గారు, (పితృనామం: లేట్ ఆమంచ పరమేష్ గారు), ఇంటి నెం.: 2-96A, మర్రిగూడ గ్రామము మరియు మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ నుండి కొనుగోలు చేయుచున్నారు. వారసత్వంగా వచ్చే ఆ భూమికి పూర్తి భూస్వాములు. ఈ భూమికి సంబంధించి ఎవరైనా వ్యక్తులు/ పక్షాలు/సంస్థలు యేదైనా హక్కు, అభ్యంతరం, స్వార్థం లేదా వివాదం కలిగిఉంటే, వారు ఈ ప్రకటన ప్రచురితమైన తేదీ నుండి ఏడు (7) రోజులలోపుగా ఈ క్రింద సంతకం చేసిన నన్ను లిఖిత పూర్వకంగా సమాచారం ఇవ్వవలెను. ఏమైనా అభ్యంతరాలు ఈ కాలపరిమితిలో తెలియచేయని పక్షంలో, అటి అభ్యంతరాలు లేవని పరిగణించబడును మరియు నా క్లయింటు కొనుగోలు నమోదు ప్రక్రియను కొనసాగించెదరు. అనంతరం ఎవరైనా చేసే దావాలు చెల్లనివాటిగా పరిగణించబడును మరియు అట్టి దావాల పూర్తి బాధ్యత వారి మీదే ఉంటుంది.

**M. Manoj Kumar,** Advocate,
# 3-5-1097, 1st Floor, lane beside HP Petrol Bunk, Opp: Blood Bank, (IPM), Narayanguda, Hyderabad -029. (M): +91-8074373324, +91-9440833888

# ఇంటర్నెట్ టీవి కేబుళ్ళతో ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు

**కోదాడ టౌన్ ,అక్టోబర్ 26, ప్రభాతవార్త:** కోదాడ పట్టణంలో విద్యుత్ స్తంభాలకు వివిధ కంపెనీలు ఏర్పాటు చేసిన టీవి,ఇంటర్నెట్ కేబుల్ లతో పలు ప్రమాదాల సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి.సదరు కేబులు నిర్వాహకుల వివరాలు మున్సిపల్ అధికారులకు కానీ విద్యుత్ శాఖ అధికారుల అనుమతి లేకుండా ఏర్పాటు చేయడంతో ఏ కేబుల్ గురించి ఎవరిని సంప్రదిం చాలో తెలియటంలేదని పట్టణ వాసులు వాపోతు న్నారు. అనధికారకంగా ఏర్పాటు చేసిన కేబుల్స్ ను సంబదిత అధికారులు కూడా పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు వివరిస్తున్నారు. పట్టణంలో ప్రధాన రహదారితో పాటు పలు వీధులలో ఈకేబుల్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన కేబుల్ లో ఒక క్రమ పద్ధతిలో లేకపోవడంతో పాటు విద్యుత్ స్తంభాలకు తక్కువ ఎత్తులో ఏర్పాటు చేయడంతో మలుపుల వద్ద వాహన దారులు అదేవిధంగా చిన్నారులు కేబుల్ తీగలను పట్టుకొని వేలాడేందుకు చేసే ప్రయత్నంలో గాయాల పాలవుతున్న సంఘటనలు చేసుకుంటు న్నాయి.ఇటీవల హైదరాబాదులో కేబుల్ కు విద్యుత్తు ప్రమాదం కావడంతో ప్రాణ నష్టం



ఏర్పడిన సందర్భంగా రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం తక్షణమే ప్రమాదానికి కారణమవు తున్న కేబు ల్లను తొలగించాలన్న అధికారులకు ఆదే శించినప్పటికీ అమలు చేయడంలో మున్సిపల్ అధికారులు,విద్యుత్ శాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పలువులు విమర్శిస్తు న్నారు .కేబుల్ నిర్వాహకుల వివరాలు తెలుసుకునేందుకు సైతం అధికారులు ప్రయత్నించకపోవడం పట్ల పలువులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.సదరు కేబుల్లను విద్యుత్ స్తంభాలకు ఏర్పాటు చేస్తున్నందున అటు విద్యుత్ శాఖకు మున్సిపల్ శాఖకు అందవలసిన రుసుము చెల్లించాల్సి ఉన్న ఆదిశగా అధికారులు ప్రయత్నం చేయకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనం అని పలువురు పేర్కొంటున్నారు. దీంతోపాటు విద్యుత్ స్తంభాలకు ఇస్తానుసారంగా కేబుల్ బండిలు తక్కువ ఎత్తులో ఏర్పాటు చేయడంతో విద్యుత్తు సరఫరా లో అంతరాయం ఏర్పడిన



ప్పుడు విద్యుత్ సిబ్బంది పోలు ఎక్కేందుకు పలు పాట్లు పడుతున్నట్లు విద్యుత్‌శాఖ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమకు జరుగుతున్న అసౌకర్యాన్ని అధికారుల దృష్టికితీసుకువచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో తమకు తిప్పలు తప్పడం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా పలు ప్రమాదాలకు కారణమైతున్న కేబుల్ ప్రభావితంగా ఉండేందుకు ఉంచేందుకు క్రమపద్ధతిలో ఏర్పాటు చేసే విధంగా అధికారులు చర్యలుతీసుకోవాలని పలువురు కోరుతున్నారు.ప్రధానంగా విద్యాసంస్థల వద్ద విద్యుత్ స్తంభాలకు ఏర్పాటు చేసిన కేబుల్లను చిన్నారులకు ఎలాంటి ప్రమాదం సంభవించకుండా ఏర్పాటుచేయాలని పలువురు కోరుతున్నారు.

---

## వర్షాలకు నేలకొరిగిన వరి పైర్లు

**తడిసిన ధాన్యపు గింజలు ఆందోళన చెందుతున్న అన్నదాత**

**నడిగూడెం, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**





నడిగూడెం, రామాపురం, చాకిరాల, సిరిపురం, తెల్లబెల్లి, శ్రీరంగాపురం, రత్నవరం తదితర గ్రామాలలో మూడు నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరి పైర్లు నేలకొరిగాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సంవత్సరం వానాకాలంలో అదునులో నాట్లు వేశారు. సాగర్ ఎడమ కాలువ నీరు కూడా సకాలంలో విడుదల చేశారు. ఆశించిన పంట దిగుబడి వస్తుందని రైతులు ఎంతో సంతోషించారు. తీరా పంట చేతికి వచ్చే సమయానికి వర్షాలు కురవడం తో అన్నదాత అయోమయంలో పడ్డారు. ప్రభుత్వము ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుంది. మద్దతు ధర కూడా ప్రకటించింది. ఏ గ్రేడు, బి గ్రేడ్ ధాన్యానికి మద్దతు ధర ప్రకటించి సన్నధాన్యానికి 500 రూపాయలు బోనస్ కూడా ఇవ్వనున్నట్లు ప్రభుత్వము ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ రైతులు మాత్రం వర్షాలకు వరి పైర్లు నేలకొరకడంతో పాలపోను పరిస్థితిలో ఉండిపోయారు. ప్రతి సంవత్సరం పంట చేతికి వచ్చే సమయానికి ఏదో ఒక ప్రతిభందకం ఏర్పడడంతో రైతుల నష్టపోతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర పర్యటన నిర్వహిస్తూ నేలకొరిగిన వరి పైర్లు ను పరిశీలిస్తూ తగిన సూచనలు ఇస్తున్నారు. మరో రెండు మూడు రోజులు ఇదే విధంగా వర్షాలు కురిస్తే మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు.

ఆరుగాలం కష్టించి వరి సాగు చేశారు.వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పంట దిగుబడికి చర్యలు తీసుకున్నారు.వాతావరణంలో మార్పుతో పలు రకాల తెగుళ్ల సోకడంతో నివారణ చర్యలు చేపట్టారు.వేల రూపాయలు వెచ్చించి తెగుళ్ల నివారణకు మందులను పిచికారి చేశారు. పెట్టుబడి పెరిగినప్పటికీ రైతులు ఆశించిన దిగుబడి సాధించాలనే ఉద్దేశంతో ఎన్నో చర్యలు తీసుకున్నారు. అయినప్పటికీ తీరా పంట చేతికొచ్చే సమయానికి వర్షాలు కురవడంతో వరి పైర్లు నేలకొరిగాయి. దీంతో ధాన్యపు గింజలు తడిసి మెత్తబడ్డాయి.ధాన్యం గింజలు వర్షపు నీటికి తడి తోడవటంతో మురిగిపోతున్నాయని రైతులు ఆందోళ న చెందుతున్నారు. మండలంలోని

---

## కాంగ్రెస్ అధికార దుర్వినియోగం

**- ప్రశ్నించిన నిరుద్యోగులపై అక్రమ కేసులు లాఠీల దెబ్బలు**
**- జాబ్ మేళా తోయువతను మోసం చేస్తున్న కాంగ్రెస్**
**- మంత్రి ఉత్తమ్ ఆదేశాలతో వాలంటీర్లుగా కాంగ్రెస్ కార్యకర్తలు**
**- నిర్వాహకులుగా ప్రభుత్వ అధికారులు**
**- ప్రభుత్వరంగ ఉద్యోగాలు కాంట్రాక్ట్ పోస్టులు శూన్యం**
**- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**కోదాడ,అక్టోబర్ 26,ప్రభాతవార్త:**



హుజూర్‌నగర్ లో శనివారం నిర్వహించిన జాబ్‌మేళా తో యువతను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీలో ప్రభుత్వ యంత్రాంగాలు బాగమవ్వడం సమాజానికే ప్రమాదకరమని, జాబ్ క్యాలెండర్ పేరుతో యువతీ, యువకుల ఆశలను మోసం చేస్తూ, ఉద్యోగ కల్పనలో కాంగ్రెస్ వైఫల్యం చెందిందనే విషయం స్పష్టమవుతుందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా ఆరోపించారు. జిల్లా ఉపాధి కార్యాలయం జాబ్ మేళాలో భాగమైనా, ఒక్క ప్రభుత్వ రంగ ఉద్యోగం, కాంట్రాక్ట్ పోస్టులు ఎందుకు జాబ్‌మేళాలో ఇవ్వలేదో ప్రకటించాలని డిమాండ్ చేశారు. రిజిస్ట్రేషన్ చేసిన అభ్యర్థుల సంఖ్య ఎంత, ప్రైవేటు జాబ్ మేళాకల్పించిన పోస్టులు ఎన్నో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.100 రోజుల్లో 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తానని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై అశోక్‌నగర్ చౌరస్తాలో, తెలంగాణ అంతటాయువత శాంతియుత ఆందోళనలను లాఠీదెబ్బలతో,అక్రమ అరెస్టులతో అణిచివేసిన ప్రభుత్వ యంత్రాంగం ప్రైవేట్ జాబ్‌మేళా పెట్టి కేవలం విస్తృత ప్రచారం చేసి నిరుద్యోగులను మోసం చేసిందన్నారు.మరి ఇదే ప్రోత్సాహం జాబ్ క్యాలెండర్ మోసంపై ఇప్పుడు యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.గత బీఆర్ఎస్ నోటిఫికేషన్లు ఇచ్చిన ఉద్యోగాలకు నియామకపత్రాలు ఇస్తూ కాలయాపన చేస్తుందన్నారు.ఇవ్వని నోటిఫికేషన్లు కూడా ఇచ్చామని అబద్ధాలుఆడుతోందని,కాంట్రాక్టు,అవుట్సోర్సింగ్ ఉద్యోగాలను తమకు నచ్చిన ఏజెన్సీలకు అప్పజెప్పి కమీషన్లకు అమ్ముకుంటుందని ఆరోపించారు.ఎన్నికల సమయంలో ప్రైవేట్ ఉద్యోగాలకు అధికార యంత్రాంగాన్ని ప్రైవేట్ జాబ్‌మేళాలో భాగం చేసి యువత భావోద్వేగాలను తమ పార్టీ ప్రచారం కోసం వాడుకుంటుందని ఎద్దేవా చేశారు. రాజకీయ లాభాల కోసం ఈజాబ్ మేళాను వాడితే,రాష్ట్రప్రభుత్వం, జిల్లా యంత్రాంగం జవాబుదారీగా ఉంటారా అని ప్రశ్నించారు. యువతని జాబ్ మేళాల పేరుతో మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని,యువతకు బి.ఆర్.ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కోదాడ,అక్టోబర్ 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పలు గ్రామాలలో సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని రూరల్ ఏఈ సైదా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని అడ్లూరు కాలనీ, గుడిబండ, కొత్తగూడెం మంగళ్ తండా గ్రామాలలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్లను కొట్టివేసుకున్నందున సదరు గ్రామాలకు విద్యుత్ సరఫరాకు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు అంతరాయం ఉంటుందని తెలిపారు.ఆయాగ్రామాల ప్రజలు విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

---

## కోదాడ వార్త



## గ్రామాభివృద్ధికి యువత కార్యాచరణ

**నడిగూడెం, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**



మండలంలోని సిరిపురం గ్రామఅభివృద్ధికి యువత కార్యాచరణ రూపొందించింది.ఆదివారం స్థానికంగా సమావేశమై గ్రామఅభివృద్ధికి కమిటీని ఏర్పాటు చేశారు.గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధిపనులపై చర్చించి కార్యాచరణ రూపొందించారు.గ్రంథాలయం ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపే విధంగా తల్లిదండ్రులను చైతన్య పరచడము, కోతులు, కుక్కలబెడదను నివారించటము,బెల్ట్ షాపులు నిర్వహించకుండా నియంత్రించడం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.గ్రామఅభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని యువత కంకణం కట్టుకుంది.ఈ కార్యక్రమంలో నాగరాజు, రమేష్,జగదీష్, వీరయ్య, ఉర్దండ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా యర్రా శ్రీనివాసరావు

**కోదాడ, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**



పట్టణానికి చెందిన యర్రా శ్రీనివాసరావు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా నియామకం అయ్యారు. ఆదివారం హైదరాబాదులో రాష్ట్ర నలుమూలల నుండి తరలి వచ్చిన సంఘ ప్రతినిధులతో జరిగిన ఆ సంఘ జాతీయ సదస్సులో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అఖిల భారత వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వైశ్య ఫెడరేషన్ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తూ,సంఘ పరంగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతూ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చేందుకు శక్తి వంచనా లేకుండా కృషి చేస్తానని తెలిపారు.జిల్లా అధ్యక్షుడిగా తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తాకు రాష్ట్ర జనరల్ సెక్రటరీ పబ్బా చంద్రశేఖర్ గుప్తా, కోటగిరి దైవ దేనం, కట్టా రవి సంఘ ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## చెస్ పోటీలకు సూర్యపేట జిల్లా స్థాయికి ఎంపికైన మునగాల వాసి

**మునగాల, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**



సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక కు మునగాల మండల కేంద్రానికి చెందిన వల్లోజు శ్రీహర్ష ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి చదరంగ పోటీల్లో తేజ విద్యాలయ కొమరబండ పాఠశాల నుంచి పోటీల్లో పాల్గొని ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి పోటీలకు అండర్ 17 బాలుర విభాగంలో తాను ఎంపికైనట్లు తెలిపారు.సూర్యాపేట జిల్లా నుండి ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిల చదరంగా పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించినట్లు తెలిపారు. మెడల్ తో అభినందించారన్నారు. ఈ సందర్భంగా శ్రీ హర్షని ప్రిన్సిపాల్ రమాదేవి,చెస్ మాస్టర్ నర్సింహారావు,కోచ్ అనిల్ కుమార్ ఉపాధ్యాయులు అభినందించారు.

# రామ్మూర్తి యాదవ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

**సీఎల్పీ మాజీ నేత జానారెడ్డి**

**త్రిపురారం, అక్టోబర్ 26. ప్రభాతవార్త:**



బడుగు ప్రజల అభ్యున్నతి కి అహర్నిశలు కృషి చేసిన చలకుర్తి మాజీ ఎమ్మెల్యే గుండెబోయిన రామ్మూర్తి యాదవ్ ఆశయ సాధనకు అందరు కృషిచేయాలని మాజీ మంత్రి, సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో ఆదివారం రామ్మూర్తి యాదవ్ కుటుంబ సభ్యులు గుండెబోయిన కోటేష్ యాదవ్, గుండెబోయినగేష్ యాదవ్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రామ్మూర్తి యాదవ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం రాజ్యసభ మాజీ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనచిన్ననాటి మిత్రుడు అయిన రామ్మూర్తి యాదవ్ఈప్రాంత ప్రజల, బడుగుల అభ్యున్నతికి, అభివృద్ధికి ఎంతోకృషి చేశారని చలకుర్తి ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో ఆయన ఇచ్చిన హామీల అమలు తాము పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా పెద్దదేవులపల్లి ఎత్తిపోతల పథకానికి రామ్మూర్తి



యాదవ్ పేరు పెట్టేలా కృషి చేస్తానన్నారు. రామ్మూర్తి యాదవ్ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. అనంతరం నాగార్జునసాగర్ శాసన సభ్యులు కుందూరు జయ వీర్‌రెడ్డి మాట్లాడుతూ దివంగత నేత రామ్మూర్తి యాదవ్ కుటుంబ సభ్యులను ఆదరించి అభిమానించి వారికి అన్ని వేళల అండగా ఉంటామన్నారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తదితరులు మాట్లాడుతూ వరదకాలవ నిర్మాణంతో పాటు, నియోజకవర్గంలోని పలు ఎత్తిపోతల పథకాలను రైతాంగ ఏర్పాటు చేసి రైతాంగ సమస్యలతో పాటు సామాజిక న్యాయసాధన, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కొరకు అహర్నిశలు శ్రమించిన నిస్వార్థ ప్రజాసేవకుడు రామ్మూర్తి యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, భాస్కర్ నాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్లు మర్ల



చంద్రారెడ్డి, నరేందర్, నూకల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, భారత్‌రెడ్డి, గోపగాని శ్రీనివాస్, అంబటి సోమయ్య, మాజీ ఎంపీటీసీ అంబటి రాము, అనిల్ కుమార్, రాంబాబు, శ్రీనివాస్, గురవయ్య తదితరులున్నారు. ఎమ్మెల్సీ మంకెన చిన్నకోటిరెడ్డి, సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, ట్రై కార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు రామ్మూర్తి యాదవ్ విగ్రహా విష్కరణ కార్యక్రమంలో పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సంపత్ కుమార్, బాబురావు నాయక్, బొరాస మండల ఆడహక్ కమిటీ అధ్యక్షులు పామోజు వెంకటాచారి, తాటి సత్యపాల్, కూరాకుల వెంకటేశ్వర్లు, రవి నాయక్, వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకన్న యాదవ్, శ్యామ్ సుందర్ రెడ్డి, జానయ్య తదితరులున్నారు.

నాగార్జున సాగర్ వార్త

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**పెద్దవూర, అక్టోబర్ 26 ,ప్రభాతవార్త :**



పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయ వీర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఊరబావి తండా గ్రామపంచాయతీ పరిధిలోని నిమ్మనాయక్ తండాలో ఆదివారం పార్వతమ్మ నూతన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంటుందన్నారు. పేదవారికి సంక్షేమ పథకాలు అందించడమే తన లక్ష్యమన్నారు. పేదల సంక్షేమానికి నిరంతరం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాములకు అన్నదానం అభినందనీయం: సీఐ

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 26:**



అయ్యప్ప, ఆంజనేయ స్వాములకు 41 రోజులు అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమని హాలియా సీఐ సతీష్ రెడ్డి అన్నారు. ఆదివారం అఖిలభారత అయ్యప్ప సేవాసంఘం, హనుమాన్ జాగరణ సమితి ఆధ్వర్యంలో హాలియాలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా స్వాములందరికీ 41 రోజులు నిత్యాన్నదానం ఏర్పాటు చేయడం చాలా విశేషమని ఇంతటి మహత్తర కార్యక్రమం నిర్వహించడానికి శ్రమిస్తున్న మేడేపల్లి మోహన్‌రావు గురుస్వామిని ప్రత్యేకంగా ప్రశంసించారు. స్వాములంతా అన్నదాన కార్యక్రమాన్ని క్రమశిక్షణతో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సీఐ సతీష్ రెడ్డిని, అన్నదాత రామ్ రహీంలను నిర్వాహకులు శాలువలతో సన్మానించారు. కార్యక్రమంలో చిన్న రాములు, భాస్కర్ రెడ్డి, వరకాల సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, అయ్యప్ప, ఆంజనేయ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# వంతెన కట్టారు.. రోడ్డు వేయడం మరిచారు

**త్రిపురారం, అక్టోబర్ 26. ప్రభాతవార్త:**



త్రిపురారం కుక్కడం ప్రధాన రహదారిపై బాబు సాయి పేట గ్రామం వద్ద రోడ్డు భవనాల శాఖ ఆధ్వర్యంలో సుమారు 3..కోట్ల వ్యయంతో నిర్మించిన వంతెన అప్రోచ్ రోడ్డు నిర్మాణంలో గుత్తేదారి నిర్లక్ష్యం ప్రయాణికుల పాలిట శాపంగా మారింది. పెద్దదేవులపల్లిలోని రెడ్డీస్ లాబ్స్, కుక్కడం వద్దగల విశాఖ ఫ్యాక్టరీ లకు సరుకు రవాణా కొరకు వెళ్లే భారీ వాహనాలతో పాటు నిత్యం వందలాదిమంది వాహనదారులు, ప్రయాణికులు రాకపోకలు సాగించే వర్షం వస్తే ఈ వంతెనపై ప్రయాణం నరక ప్రయాణంగా మారిందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వంతెన కిరువైపులా అప్రోచ్ రోడ్డుకు సరిపడా నాణ్యమైన మట్టి పోయకపోవడంతో రహదారి గుంతలమయంగా మారి ప్రస్తుత వర్షాలకు వాటిలో నీరు చేరి ప్రయాణం ఇబ్బందిగా మారి ప్రమాదాలబారిన పడుతున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి బీ టీతో అప్రోచ్‌రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**నిడమనూరు, అక్టోబర్26, ప్రభాతవార్త :**



లైన్స్ క్లబ్ ఆఫ్ నిడమనూరు పట్టణంలో షుగర్ పేషెంట్లకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ నిడమనూరు అధ్యక్షులు బెల్దీ అశోక్ మాట్లాడుతూ నెల నెల లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రభాకర్, మేనక, పేషెంట్లు రామలింగయ్య, వక్కంటి వెంకటేశ్వర్లు ఉన్నం కృష్ణయ్య, బొల్లం బిక్షం, మెరుగు మధు తదితరులు పాల్గొన్నారు.

# కోతికి సిపిఆర్ చేసి బ్రతికించిన అయ్యప్ప భక్తులు

**మునగాల, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**



మునగాల మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో కోతికి సిపిఆర్ చేసి అయ్యప్ప భక్తులు ప్రాణాలు కాపాడారు. వివరాల్లోకెళితే ప్రమాదవశాత్తు లెవెన్ కె.వి విద్యుత్ ఘాతానికి గురై కోతి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుండగా గమనించిన వారు సిపిఆర్ విధానాన్ని అవలంబించారు. దీంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వన్యప్రాణి కోతి తిరిగి కదలికలతో ముందుకు సాగడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజలకు అవగాహన కోసం ఏర్పాటు చేసిన విధానం ఉపయోగపడుతుందని వారు తెలిపారు. కాపాడిన విధానం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# కుక్కల దాడిలో గొర్రెల మృతి

**త్రిపురారం, అక్టోబర్ 26. ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని కుక్కల స్వైర విహారంతో ఆదివారం మండల కేంద్రానికి చెందిన కోడి సైదులు గొర్రెలు మృతి చెందాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గొర్రెలు మేతకు వెళ్ళగా కుక్కలు గొర్రెల మంద పై దాడి చేయగా నాలుగు గొర్రె పిల్లలు, మూడు పెద్ద గొర్లు తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందగా మరో నాలుగు గొర్రెలకు తీవ్ర గాయాలు అయినట్లు తెలిపారు. యదేచ్ఛగా కుక్కలస్వైరవిహారం తో గొర్రెల మంద పై దాడి చేయడంతో బాధిత రైతుకు సుమారు లక్ష రూపాయల ఆస్తినష్టం అయినట్లు తెలిపారు. వీధి కుక్కల నియంత్రణలో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో చిన్నారులు, మనుషులతో పాటు గొర్రెలు, మేకల పై దాడి చేయడంతో తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలిపారు. బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సిఎల్పీ నేత జానా, ఎమ్మెల్యే జయ వీర్ రెడ్డి

**పెద్దవూర ,అక్టోబర్ 26, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పబ్బు గిరి కుమార్తె పబ్బు అనూష ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మిట్టపల్లి కిరణ్, కత్తి ముత్యాల్ రెడ్డి, కిషన్, కోట అంజి, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# కాపాస్ కిసాన్ యాప్‌ను వెంటనే రద్దు చేయాలి



మర్రిగూడ,26అక్టోబర్,ప్రభాతవార్త: మర్రిగూడ మండల పరిధిలో సరంపేట, ఎరగండ్లపల్లి గ్రామాలలో కాటన్ మిల్లులు ఉన్నాయని,వెంటనే సిసిఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి,పత్తి కొనుగోలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.ఆదివారం ఆయన ప్రకటనలో పలు విషయాలు ప్రస్తావించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు ఈ ప్రభుత్వాలు షరతులు తీసుకురావడం దురదృష్టకరమని అయన అన్నారు.రైతాంగానికి ప్రభుత్వం తీసుకువచ్చిన కాపాస్ కిసాన్ యాప్‌వల్ల చిన్న,సన్నకారు, కౌలు రైతులు ఇబ్బందిపడే అవకాశంఉందని, ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం ఈ సమస్యలను గుర్తించి యాప్ పద్ధతిని రద్దుచేయాలని డిమాండ్ చేశారు.ఈ యాప్‌వల్ల రైతులు నష్టపోతారని,గతంలోలాగా పత్తిని స్వేచ్ఛగా మిల్లులకు తీసుకుపోయి అమ్ముకునేలా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయాలన్నారు. లేనిఎడల రైతులు తీవ్రఇబ్బందులు పడతారని,

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి కాపాస్ కిసాన్ యాప్‌ను రద్దు చేయాలని కోరారు.

రైతులు పండించిన పత్తిపంటను ఎక్కడైనా స్వేచ్ఛగా అమ్ముకునే సౌకర్యం కల్పించాలని, దిగుమతిపై ఉన్న11శాతం సుంకాన్ని కొనసాగించాలని, పత్తి క్వింటాల్ ధర రూ.10.075కు నిర్ణయించాలని,ధరల వ్యత్యాస పథకం,475 రూపాయల బోనస్ రైతులకు అదనంగా ప్రభుత్వం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎంబిబిఎస్ విద్యార్థినిలకు ఆర్థిక సహాయం



కొండమల్లేపల్లి,26అక్టోబర్,ప్రభాతవార్త: కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన అందుగు సైదమ్మ వెంకటయ్య కుమార్తెలు తేజశ్రీ,ప్రవళికలుఎంబిబిఎస్‌లో సీటుసాధించగా,పేదకుంటుంబానికి చెందినవారు కావడంతో తల్లిదండ్రులు వారి ఫీజులు చెల్లించలేక చదువు ఆగిపోయే పరిస్థితిలోఉన్న తరుణంలో వారు చండూరు మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాద్యాయుడు, సామాజిక కార్యకర్త గురిజ మహేష్‌ను సంప్రదించారు.ఆయన హైద్రాబాద్‌లోని స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీవ్యాల్‌కి వీరి కుటుంబ ఆర్థిక ఇబ్బందులను,చదువుల పరిస్థితిని వివరించారు.వెంటనే స్పందించిన ఫౌండేషన్ చైర్మన్ ప్రవళిక,తేజశ్రీల చదువు నిమిత్తం రూ.82వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఉపాద్యాయుడు మహేష్ మాట్లాడుతూ పేదరికం కారణంగా ఉన్నత చదువులు చదువుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు ఎవరైనాఉంటే ఆర్థిక సహాయంకోసం తన ఫోన్ నెంబర్ 9182498463ని సంప్రదించాలని తెలిపారు.పేదరికంతో విద్యకు,ఉన్నత లక్ష్యానికి దూరంకావద్దని,ఉన్నత చదువులకోసం సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయుడు, సామాజిక కార్యకర్త గురిజ మహేష్,విద్యార్థినిలు ప్రవళిక,తేజశ్రీ,వారి తల్లిదండ్రులు అందుగుల సైదమ్మ వెంకటయ్య ఉన్నారు.

# రాష్ట్రస్థాయి గో విజ్ఞాన పరీక్షలకు ఎంపికైన గుండ్రాంపల్లి విద్యార్థులు



చిట్యాల రూరల్, అక్టోబర్ 26, ప్రభాతవార్త : చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి గో విజ్ఞాన పరీక్షలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి పేర్కొన్నారు. అక్టోబర్ 16న నల్గొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ గోసేవ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి గోవిజ్ఞాన పరీక్ష పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి విజ్ఞాన పరీక్షలకు ఎంపికైనట్లు తెలిపారు. అక్టోబర్ 26వ తేదీన హైదరాబాద్ లోని కేశవ మెమోరియల్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో విద్యార్థులు పాల్గొననున్నట్లు ఆమె వెల్లడించారు. ఇప్పటికే పాఠశాల, మండల, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి పోటీలకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు గోపగోని లహరి, రెడపాక అక్షయ, చెరుకుపల్లి కృతిక, గరిషె మాధవ శివాజీ స్వామిలను ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు అభినందించి, ఆల్ ది బెస్ట్ చెప్పారు. విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ కనబరచి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ఈకార్యక్రమంలో శ్రీనివాస్, రాంరెడ్డి, వెంకట్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లాలో ఆదివాసిల కవాతు

## -కవాతులో టెన్షన్ వాతావరణం



మహబూబాబాద్ టౌన్,అక్టోబర్26,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాలో తుడుందెబ్బ, ఇతర కుల సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన ఆదివాసీల కవాతుతో ఆదివారం జిల్లాలో టెన్షన్ వాతావరణం నెలకొంది. జిల్లాకేంద్రంలోని ఆర్తిగార్డెన్ నుండి బస్టాండ్ వరకు కవాతు నిర్వహించగా పోలీసులు అడ్డకున్నారని ఆదివాసి నాయకులు ఆరోపించారు. ఆదివాసి హక్కుల కోసం పోరాడుతున్న మైపతి అరుణ్‌కుమార్‌ను ముందస్తుగా అరెస్ట్ చేయడంతో ఆదివాసి నాయకులు భగ్గుమన్నారు. గత నెలలో లంబాడి నాయకులు ఏర్పాటు చేసిన సమావేశానికి పోలీసులు ఎలాంటి అడ్డంకులు కల్పించకుండా సహకరించిన అధికారులు నేడు ఆదివాసిల నిరుద్యోగ కవాతును అడ్డుకోవడం పట్ల పలువురు ఆదివాసి నాయకులు మండిపడుతున్నారు. ఆదివాసిల ర్యాలీని అడ్డుకోవడంతో పోలీసులకు, ఆదివాసి నాయకులు మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఆదివాసి నాయకుల అరెస్ట్‌లను ఈ సందర్భంగా వారు తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో లంబాడీలను ఏజెన్సీ చట్టాల నుండి, రిజర్వేషన్ నుండి తొలగించాలని, వలసవాదులు తెలంగాణలోకి వచ్చి అనైతికకంగా తమ రిజర్వేషన్లను పొందుతున్నారని, ఆదివాసి హక్కులను రక్షించుకునేందుకు అందరం కలసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో ఆదివాసిలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మునుగోడు వార్త

## చిన్నారులను ఆశీర్వదించిన గంగిడి





చండూరు,26అక్టోబర్,ప్రభాతవార్త: చండూరు మున్సిపల్ కేంద్రంలోని శీల అనసూయ గార్డెన్స్‌లో ఆదివారం బిజెపి నాయకుడు తిరందాసు శ్రీను సుధ కుమార్తె తేజస్విని,కుమారుడు శ్రీకాంత్‌ల నూతన పట్టువస్త్రాలంకరణమహోత్సవ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.గంగిడి మనోహర్‌రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.అదేవిదంగా గోకుల్ కన్వర్షన్ హాల్‌లో జరిగిన బిజెపిఇ నాయకుడు రావిరాల ఓంకారం కల్పన కుమార్తె నిశ్చితార్థ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షులు పందుల సత్యంగౌడ్, మండల బిజెపి అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు,రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం,రాష్ట్ర నాయకుడు భవనం మధుసూదన్‌రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యుడు భూతరాజు శ్రీహరి,జిల్లా పార్టీ నాయకుడు అన్నెపర్తి యాదగిరి,రావిరాల శ్రీణు,తిరందాసు శ్రీను,తిరందాసు దామోదర్,కోమటి ఓంకారం,పార్టీ కోశాధికారి మంచుకొండ సాగర్,దుస్స గణేష్,నరాల ఆంజనేయులు,బూత్ అధ్యక్షుడు మల్లేకేడి రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

## బోరు మోటర్‌ను ప్రారంభించిన కిరణ్‌కుమార్



చండూరు,26 అక్టోబర్,ప్రభాతవార్త: చండూరు మున్సిపల్‌లో గల 10వ వార్డులో కంచరి బజార్‌లో నెలకొన్న నీటి సమస్యను గుర్తించి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డి అభిమాని,కెఆర్‌జిఆర్ ఆర్మీ నాయకుడు, లింగోజు కిరణ్‌కుమార్ తన సొంత డబ్బులు రూ.28వేలు వెచ్చించి బోరును కాలనీకి ఇప్పించి,ఆయన బోరు మోటార్‌ను ప్రారంభించారు.ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి త్వరగా మంత్రి పదవిరావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి రావాలని పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు కిరణ్‌కుమార్ తెలిపారు.

## ఘనంగా ఈసీసీఈ డే కార్యక్రమాలు



చిట్యాల రూరల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త :చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ (ఈసీసీఈ) డేను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ ఏసీడీపీఓ వెంకటమ్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యతో పాటు ఆటపాటలు పిల్లలలో శారీరక, మానసిక అభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు. ప్రీస్కూల్ వయస్సులో సరదాగా నేర్చుకునే విధానం ఎంతో ప్రభావవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం పిల్లలతో వివిధ ప్రీస్కూల్ ఆక్టివిటీస్ చేయించి, వాటిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి ్మ, హంసమ్మ, తల్లులు, గర్భిణి,చిన్నారులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



కట్టంగూర్, అక్టోబర్ 26, ప్రభాత వార్త,

గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో స్కంద లైఫ్ లైన్ ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంపును ఆమె



ప్రారంభించి మాట్లాడారు. ఉచిత మెగా క్యాంపులు పేద ప్రజలకు వృద్ధులకు ఎంతో ఉపయోగకరమన్నారు. ప్రతి ఒక్కరు సంవత్సరంలో రెండుసార్లు హెల్త్ చెకప్ పరీక్షలు చేసుకొని వైద్యుల సలహా మేరకు మందులు వాడాలన్నారు. ఈ సందర్భంగా వైద్యులు సుమారు 200 మంది రోగులకు రక్త పరీక్షలు,మూత్ర పరీక్షలు, ఈసీజీ, హిమోగ్లోబిన్, మధుమేహం, యూరిక్ యాసిడ్, సంతాన సాఫల్యతతో పాటు ఇతర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కంద లైఫ్ లైన్ ఆసుపత్రి వైద్యులు కొత్తమాస్ సోంబాబు, రాగమాలిక దేవి, ప్రవీణ్, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, కోశాధికారి పోగుల రాములు, సహాయ కార్యదర్శి బసవద్ వినోద్ కుమార్, సభ్యులు మంగదుడ్ల శ్రీనివాస్, కడవేరు మల్లికార్జున్, రాపోలు వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి వెంకన్న, గోశిక ఉమాపతి, రొయ్య నవీన్, ఆస్పత్రి సిబ్బంది సింగం శివ, వనం సువర్ణ, అంబటి జానకి రాములు, చిరుమర్తి రామ్ చరణ్, పి.సరిత, నాగలక్ష్మి ్ర తదితరులు ఉన్నారు.

## నిస్వార్థ సేవకు సలాం వేయి రోజులుగా ఉచిత స్టడీ హాల్...



!ప్రభాతవార్త నకిరేకల్ అక్టోబర్ 26

నకిరేకల్ వాసవి కళాశాలలో లిటిల్ సోల్జర్స్, వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత స్టడీ హాల్ వేయిరోజులు పూర్తి చేసుకుంది. ఈ స్టడీ హాల్ లో ఇప్పటివరకు 500 పైగా ఉద్యోగార్థులు చదువుకున్నారని డీఎస్సీ, గురుకులాలు, గ్రూప్.4, నర్సులు, పోలీస్ కానిస్టేబుల్, డ్రగ్ ఇన్స్పెక్టర్ పోటీ పరీక్షల్లో 30 మందికి పైగా ఉద్యోగాలు సాధించటం చాలా సంతోషాన్ని ఇచ్చిందని నిర్వాహకులు బ్రహ్మదేవర నరేష్, కందగట్ల సందీప్ తెలిపారు. ఎటువంటి ఫీజు లేకుండా, పురుషులకు, మహిళలకు, వేరువేరుగా గదులతో నిర్వహిస్తున్నారు. చదువుకోవటానికి బుక్స్ కూడా అందుబాటులో ఉన్నాయని, ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటలవరకు తెరిచే ఉంటుందని తెలిపారు. నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించాలని తపనతో స్థోమతకు మించి హాస్టల్ లలో వేలల్లో డబ్బులు పెట్టి ఇబ్బంది పడుతున్నారు, చాలామందికి ఇంటి దగ్గర చదువుకోవడం అసౌకర్యం గా ఉంటుంది. వారికి అండగా ఉండాలని ఉద్దేశంతో వాసవి సేవా సమితి వారి గదులు నిరుపయోగంగా ఉన్నాయని తెలుసుకొని అట్టి గదులు మరమ్మత్తు చేసి 2023 ఫిబ్రవరి 1న ప్రారంభించారు. విశాలమైన ప్రాంగణం, చదువుకోడానికి ప్రశాంత వాతావరణ ఉంటుందని ఇక ముందు కూడా ఇలానే కొనసాగుతుంది అని అందరూ వినియోగించుకోవాలని తెలిపారు.

## సదర్ సమ్మేళనానికి ఆహ్వానం



నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 26

నల్లగొండ పట్టణ కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో నవంబర్ 2న నిర్వహించనున్న సదర్ సమ్మేళనానికి రావాలని మండల మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ కు ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానించారు నల్లగొండ జిల్లా సదర్ ఉత్సవ సమితి సభ్యులు. సదర్ ఉత్సవాలు యాదవుల కులానికి ప్రతీకాని. ఈ సదర్ ఉత్సవాన్ని యాదవుల సొంతమని ఇది నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని. ఈ పండుగని త్వరలో తెలంగాణ రాష్ట్ర పండుగగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని విన్నవిస్తానని ఆయన అన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



డిండి, అక్టోబర్ 26, ప్రభాతవార్త,

డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 198182 సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థిని, విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్యంలో ఒకచోట చదువుకున్న వారంతా నాలుగున్నర దశాబ్దాల అనంతరం ఒకే చోట కలుసుకునే కార్యక్రమం నాడు తరగతి గదిలో చేసిన చిలిపి చేష్టలు మామిడి చెట్లు, చింత చెట్లు ఎక్కి కాయలు కోయడం చిలిపిచేష్టలను ప్రశ్నించిన ఉపాధ్యాయులు తమ చిలిపి చేష్టలను ప్రశ్నించిన తీరు సవరించిన మార్గం అన్ని విషయాలను బాల్యస్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తమ తోటి స్నేహితులు మరణించిన ఎనిమిది మందితో పాటు ఉపాధ్యాయులకు సంతాపం తెలిపి సమావేశం ప్రారంభించారు. నాటి గురువులు జగపతిరావు మాలతమ్మలను ఘనంగా శాలువాలతో సన్మానించారు.

## వారాహి శక్తిపీఠం ఆలయ,స్నేహ వృద్ధాశ్రమం నిర్మాణానికి భూమి పూజ.



నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 26

జిల్లా కేంద్రం సమీపంలోని చర్లపల్లి శివారులో నూతనంగా నిర్మించే శ్రీశ్రీశ్రీ వారాహి శ్రీ శక్తి పీఠం ఆలయ నిర్మాణానికి, స్నేహ వృద్ధాశ్రమం ఆదివారం వేదమూర్తుల వేద పండితుల మంత్రోచ్ఛరణాల నడుమ భక్తిశ్రద్ధలతో భూమి పూజ నిర్వహించారు. ఆలయంలో వారాహి అమ్మవారు, లలితాంబికా దేవి, రాజ్యశ్యామల, కాలభైరవుడు, విగ్నేశ్వర విగ్రహాల ప్రతిష్టాపనకు ఐదు రకాల హోమాలను నిర్వహించారు. పీఠాధిపతి స్వామి ఈశ్వర నందగిరి, ఉత్తరాధికారి మహర్షి తొర్ల రమేష్ బాబు సమక్షంలో హోమాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ ఈ ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని ఈ ఆలయము రాబోయే రోజుల్లో భక్తుల విశ్వాసం పొందుతూ దేదీప్యమానంగా వెలుగొందుతూ ప్రసిద్ధి పొందుతుందన్నారు. అమ్మవారి వలన ఆలయ నిర్మాణం త్వరగా పూర్తి అవుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షురాలు గంట్ల లక్ష్మి ్ర, కార్యదర్శి అక్కెనపల్లి కిరణ్, కోశాధికారి మందడి సురేందర్ రెడ్డి, సభ్యులు ఆలంపల్లి గోవర్ధనగిరి, రావుల శ్రీనివాస్ రెడ్డి, కేతిరెడ్డి శ్రీనివాసరావు, అరుణ,లతా, విజయ్, పద్మ పాల్గొన్నారు. .




## మహేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం



.....!!ప్రభాతవార్త నకరేకల్ అక్టోబర్ 26

కానా ప్రతినిధులకు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం తరపున ధన్యవాదములు నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం గ్రామానికి చెందిన బండారు మహేష్ , వయసు 37 కల్లుగీత కుటుంబములో జన్మించిన వ్యక్తికి అతి చిన్న వయసు కలిగిన ఇద్దరు కుమారులు ఉన్నారు ఇతడు తేదీ 18082025 రోజున సాయంత్రం 530గంటలకు సమయములో ఆర్థిక లావాదేవీల విషయములో వెనుకబడి ఉండడం వలన మనస్థాపము చెంది రైలు కిందపడి అక్కడికక్కడే మరణించడం జరిగింది. వీరికి సంబంధించిన వివరాలు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న. కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్ర స్ట్ సభ్యులు వెంటనే వారి కుటుంబానికిఆర్థిక సాయం క్రింద అతని భార్య అయిన బండారు స్వప్నకు జీవనోపాధి భృతి కోసం కుట్టు మిషను ఇవ్వడం జరిగినది. కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా కానా స్థానిక ప్రతినిదులు నాతి గణేష్ , బాల్నే రామచంద్రుడు బల్గూరి వెంకట్ సహకారంతో అందించడం జరిగినది ఈ ట్రస్ట్ వారికి బండారు స్వప్న మా కుటుంబాన్ని ఆదుకున్న కానా ట్రస్టుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసినది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, ఉప్పల గోపాల్ కొప్పుల నకిరేకల్ అధ్యక్ష కార్యదర్శులు కొప్పుల అంజయ్య, గుడుగుంట్ల బుచ్చి రాములు, పొడిసేటి వీరయ్య టంగుటూరి జానయ్య, కారింగుల పాండు అయితగోని సత్తయ్య, కారింగుల సైదులు నిమ్మలి సురేష్ తదితరులు పాల్గొన్నారు

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.....!



.ప్రభాతవార్త నకిరేకల్ అక్టోబర్ 26

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, ఆదివారంపట్టణంలోని నోముల, వల్లభాపురం గ్రామంలో పాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ౘచెర్మన్ గుత్తా మంజులమాధవ్ రెడ్డి, పాస్ ౘచెర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, నకిరేకల్ మండల పార్టీ అధ్యక్షుడు ఏసు పాదం. కర్ణాకర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వర స్వామినీ దర్శించుకుని ఎమ్మెల్యే వేముల.

ప్రభాతవార్త కేతేపల్లి అక్టోబర్ 26

తుంగతుర్తి గ్రామంలో నిర్వహించిన కంఠమహేశ్వర స్వామి వారి పండగకు హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఈ కార్యక్రమంలో. గుత్తా మంజుల మాధవరెడ్డి కంప సాటి శ్రీనివాస్, యాదవ్, కీర్తి లక్ష్మీ ్ర వెంకన్న గౌడ్, జూలకంటి వెంకట్ రెడ్డి సుమన్ రెడ్డి, కీర్తి సత్యనారాయణ గౌడ్, కీర్తి కాటమయ్య, కీర్తి సత్యం, ముప్పనీ నర్సిరెడ్డి దామోదర్ రెడ్డి, మెరుగుమల్ల బ్నిక్ష, అంజి ముల్క సైదిరెడ్డి, లకపాక వెంకన్న, లకపాక శేఖర్, పాల్వాయి రాజు, కొండ సుధాకర్, లోకేష్. కొండ సోమయ్య కీర్తి సత్యం రాచకొండ, వెంకన్న కీర్తి రమేష్, బొంగరాల సైదులు, కీర్తి అభి నాని కాటమయ్య కీర్తి సీనయ్య గుండెబోయిన సైదులు కుకుట్ల రాములు బొప్పని నాగరాజు ఇనుపాముల మాజీ ఎంపిటిసి బొజ్జ సుందర్, కొండయ్య, పాల్గొన్నారు.

# అట్టడుగు జాతుల్లోని ఉద్యమ సూరీడు కామ్రేడ్ రుద్రాక్షి యర్రయ్య

సమీప గ్రామాల్లోని ఆనవాళ్లు ఇప్పటికీ ఆ చైతన్యమే

సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

*నల్గొండ రూరల్ అక్టోబర్ 26, ప్రభాతవార్త:*





అన్ని వర్గాల వారికి అండగా ఉండే కమ్యూనిస్టులో ఖాజీ రామారం, అల్లిగూడెం గ్రామాలను వేదికగా చేసుకోని అనాడు అట్టడుగు వర్గాల్లోంచి పుట్టిన ఉద్యమ సూరీడే రుద్రాక్షి ఎర్రయ్య అని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరా రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని 3వ వార్డు ఎ స్టి కాలనీ రైతు వేదిక దగ్గర కామ్రేడ్ రుద్రాక్ష ఎర్రయ్య 34 వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపం దగ్గర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన జ్ఞాపకార్థం నల్లగొండ మండలంలోని ఖాజీ రామారం ఎక్స్ రోడ్డులో బస్సు షెల్టర్ నిర్మాణానికి శంఖుస్థాపన చేసి అనంతరం వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా వీరారెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. 90 దశకంలో అట్టడుగు వర్గాల్లో పుట్టిన ఎర్రయ్య పెద్దగా చదువుకోనప్పటికి ఉద్యమ పాఠాలు నేర్చుకొని ఖాజీ రామారం, అల్లిగూడెం, తానేదారు పల్లి గ్రామాల్లో ఉద్యమాన్ని నెలకొల్పి సర్పంచ్ గా గెలుపొంది ప్రతి పేద వాడిని గుర్తించి ప్రత్యేకంగా ఒక కొత్త కాలనీ ఏర్పాటు చేసి ఇండ్ల నిర్మాణం చేసి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలవటం ఆదర్శనీయమన్నారు. ఇప్పటికీ ఇక్కడి గ్రామాల ప్రజలు ఆయన్ను మర్చిపోకుండా ఆయన జ్ఞాపకార్థం బస్సు షెల్టర్ నిర్మాణానికి ముందుకు రావటం హర్షనీయమన్నారు. నాడు కమ్యూనిస్టు ఎదుగుదల చూడలేక కొందరు కాంగ్రెస్ గుండాలు నకిలీ నక్స లైట్లతో చేతులు కలిపి దారుణంగా హత్య గావించటం అప్పట్లో చర్చనీయాంశం అన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాషం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పాలడుగు నాగార్జున, ప్రభావతి, ఎండీ సలీం, దండంపల్లి సత్తయ్య, చింతపల్లి బయ్యన్న, పెంజర్ల సైదులు, తుమ్మల పద్మ , అనంతుల శంకరయ్య, పోలే సత్యనారాయణ, భీమగాని గణేష్, గంజి నాగరాజు, గౌడ హాస్టల్ అధ్యక్షుడు సుంకరి వెంకటేశ్వర్లు, రుద్రాక్షి రామచంద్రు, యాదయ్య, పాలకూరి యాదయ్య, బూర జానయ్య, నకిరేకంటి జానయ్య, పేరం రామస్వామి, రుద్రాక్షి దుర్గయ్య, నకిరేకంటి శ్రీనివాస్, దొనకొండ రవికుమార్, కొండూరు రమేష్, గోలి శ్రవణ్ కుమార్, రుద్రాక్షి శ్రీనివాస్, జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.

# దైవ భక్తితో పాటు దేశ భక్తి పెంపొందించు కోవాలి

*మిర్యాలగూడ. అక్టోబర్ 26 ప్రభాతవార్త*



సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతీ హిందువు దైవ భక్తితో పాటు దేశ భక్తి పెంపొందించుకోవాలని ప్రముఖ వాస్తు సిద్ధాంతి మామిడి సత్యనారాయణ యాదవ్ అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ సంకల్పంతో శ్రీ ధర్మశాస్త్ర పీఠం ఆధ్వర్యంలో ఆదివారం హనుమాన్ పేట అయ్యప్ప ఆలయం నుండి వాడపల్లి శ్రీ మీనాక్షి అగస్తేశ్వర స్వామి ఆలయానికి చేపట్టిన పాదయాత్ర స్వాములకు ఈదుల గూడ చౌరస్తా వద్ద ఆయన స్వాగతం పలికి మాట్లాడారు. దేవుని మీద భక్తి ఉంటే సరిపోదని హిందూ ధర్మ ప్రాధాన్యత ఆచార సంప్రదాయాలు పాటిస్తూ వాటిని భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. ధర్మమే దైవమని ధర్మం పాటించినప్పుడే దేశం ప్రజలు బాగుంటారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కొంగరి వెంకటరమణ, శివాజీ హిందూ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ఉత్తమ గేయ రచయితగా డాక్టర్ ఎర్ర హరికిషన్ ఎంపిక




*తుంగతుర్తి. అక్టోబర్ 26. (ప్రభాత వార్త)*

ఉత్తమ గేయ రచయితగా తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ ఎర్ర హరికిషన్ ఎంపికయ్యారు. ఈయన రచించిన, అమ్మా ఓ భారతమ్మ, అనే గేయానికి రాష్ట్రస్థాయి సంచార జాతుల కళా ప్రదర్శన విభాగం ఉత్తమ గేయంగా ఎంపిక చేసింది. దీంతో వీరు గజ్వేల్ లో ఆదివారం జరిగిన సంచార జాతుల సమరసత ఉత్సవంలో భాగంగా రచించిన గేయానికి ప్రథమ బహుమతిగా ప్రకటించి అఖిలభారత సంచార జాతుల సంచాలకులు అప్పల ప్రసాద్ చేతుల మీదుగా ఘనంగా జ్ఞాపిక అందించి నగదు తో పాటు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిద ప్రాంతాల నుండి వచ్చిన సంచార జాతుల సమన్వయకర్త మంగళంపల్లి శ్రీహరి, బండి రాజుల శంకర్, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన జానపద కళాకారులు పాల్గొన్నారు.

# బుర్రి వెంకన్నను ఘనంగా సన్మానించిన డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి

*పెద్ద అడిశర్లపల్లి,26అక్టోబర్ ప్రభాతవార్త*



:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించినటు వంటి ఆల్ ఇండియన్ సమత సైనిక్ దళ్ ఈనెల 19న హైదరాబాదులో 11వ రాష్ట్ర మహాసభలను నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా పీఏ పల్లి మండలం దుగ్యాల గ్రామానికి చెందిన బుర్రి వెంకన్న తెలంగాణ రాష్ట్ర ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ కు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి నివాసంలో వారికి అభినందనలు తెలపడంతో పాటు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సామాజిక హక్కుల కోసం ఆనాటి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏర్పాటుచేసిన స్వచ్ఛంద సంస్థ ఆల్ ఇండియన్ సమతా సైనిక్ దళ్ అని ఆయన అన్నారు, మా ప్రాంతానికి చెందిన బుర్రి వెంకన్న రాష్ట్రస్థాయిలో ఉన్నతమైన పదవులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు, సామాన్య ప్రజల కోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు, హక్కులు కోసం పోరాడాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో నారాయణ, ధనంజన్ రెడ్డి, పరమేష్, గుండెబోయిన నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిల పక్షాన్ని డిల్లీకి తీసుకెళ్లాలి



*మిర్యాలగూడ. అక్టోబర్ 26 ప్రభాతవార్త*

బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలు కొరకు సీఎం రేవంత్ రెడ్డి అఖిలపక్ష బీసీ నాయకుల బృందాన్ని ప్రధాని వద్దకు తీసుకెళ్లాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని బీసీ భవన్లో ఆదివారం ఏర్పాటు చేసిన బీసీ హక్కుల సాధన సమితి, సామాజిక కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ శాసనసభ ఆమోదించిన బీసీ బిల్లును తొమ్మిదో షెడ్యూల్ లో చేర్చాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనన్నారు. అఖిల పక్షం సమావేశం ఏర్పాటు చేస్తే బీసీ రిజర్వేషన్ల పట్ల బిజెపి వైఖరి తేటతెల్లం అవుతుందని, తద్వారా బీసీలంతా ఐక్యమై 2028 ఎన్నికల్లో బిజెపిని నామరూపం లేకుండా చేయాల్సిన బాధ్యత ప్రతి బిసిపై ఉంటుంది అన్నారు. సమావేశం లో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, సామాజిక కార్యకర్త డాక్టర్ జాడి రాజు, నరేందర్, సతీష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ

*మిర్యాలగూడ, అక్టోబర్ 26 ప్రభాతవార్త:*

మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో ఇందిరమ్మ విగ్రహం ఏర్పాటుకు ఆదివారం పట్టణంలోని ఆరో వార్డు ఇందిరమ్మ కాలనీ సుభాష్ నగర్ చౌరస్తాలో వార్డు అధ్యక్షులు అంబటి వెంకట కృష్ణ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఇందిరమ్మ విగ్రహం ఏర్పాటుకు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు తాజా మాజీ కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, దేశిడి శేఖర్ రెడ్డి, 25 వ వార్డు ఇన్చార్జి గోదాల జానకి రామ్ రెడ్డిలతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అంబటి వెంకటకృష్ణ మాట్లాడుతూ 2010లో ఇందిరమ్మ పేరుతో ఏర్పాటు చేసిన కాలనీ అంచలం చెలుగా అభివృద్ధి చెంది అన్ని మౌలిక వసతులు కలిగిన కాలనీలో ఇందిరమ్మ విగ్రహం ఏర్పాటు చేయడం సముచితమన్నారు. వచ్చే నెల 19 నాటికి విగ్రహం ఏర్పాటు చేసి ప్రారంభోత్సవం జరుపనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేద ప్రజలకు అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే జావీద్ పట్టణ సామాజిక మాధ్యమం కన్వీనర్ పాతూరి శరత్ , బి ఎల్ ఆర్ బ్రదర్స్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# నరేంద్ర మోడీ పాలనకు ఆకర్షితులవుతున్న యువత

*బీబీనగర్, అక్టోబర్ 26 ప్రభాతవార్త:*

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన చూసి యువత పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. మండలంలోని అన్నం పట్ల గ్రామానికి చెందిన పలువురు యువకులు బూర నరసయ్య గౌడ్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి సిద్ధాంతాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవనీతి రహిత పాలనకు ముఖ్యంగా యువత పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్, మండల యువ మోర్చా అధ్యక్షుడు



వంశీ గౌడ్, బలరాం, కొలను లక్ష్మారెడ్డి, కాసుల శ్రీకాంత్ గౌడ్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, రాంపల్లి రేణుక, కడెం పాండురంగం తదితరులు పాల్గొన్నారు.

# జిట్టోని కుంట మంచినీటి బావికి రింగులు వేయించాలి

*మోత్కూర్ అక్టోబర్ 26 ప్రభాతవార్త*

కలుషిత నీటితో ప్రజలు అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉన్నందున జిట్టొని కుంట మంచినీటి బావికి స్థానిక ఎమ్మెల్యే గారు చొరవచూపి రింగులు వేయించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. ఆదివారం సిపిఎం పార్టీ పాలడుగు గ్రామ శాఖ ఆధ్వర్యంలో నీరు కలుషితం అవుతున్న జిట్టొనికుంట బావివద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... పాలడుగు గ్రామానికి మంచినీటి కోసం జిట్టొని కుంటకు సమీపంలో మంచినీటి బావి ఉండటంతో వర్షాలు వచ్చినప్పుడు కుంటనిండి కలుషిత మూసీనీరు బావిలోకి చేరుతున్నాయని, గత ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే గాదర్ కిషోర్ కుమార్ గారు



పల్లెనిద్రలో భాగంగా పాలడుగు గ్రామానికి వచ్చిన సందర్భంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వ వేయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పాలడుగు గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, నాయకులు దడిపల్లి సైదులు, వడ్డేపల్లి లక్ష్ మణ్,విజయందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో అథ్లెటిక్స్ క్రీడా పోటీలు ప్రారంభం

*భువనగిరి రూరల్ అక్టోబర్ 26 ప్రభాతవార్త*

:పట్టణ కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలురుల పాఠశాలలో ఆదివారం అండర్ 17,అండర్ 14 బాలబాలికల అథ్లెటిక్స్ జిల్లా క్రీడా పోటీలు జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ.కె. దశరథ రెడ్డి ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు పోటీలకు ముఖ్య అతిథులుగా వలిగొండ మండల విద్యాధికారి భాస్కర్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు ఎస్ ఐ మహేష్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ కోనేటి గోపాల్ భువనగిరి మండల ఎస్ జి ఎఫ్ సెక్రటరీ వెంకట రమణ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉందని, క్రీడలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తు లో ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు. భువనగిరి జిల్లా లో క్రీడా భవనాన్ని నిర్మించడంలో మా పాత్ర వుంటుందని



తెలిపారు.గెలుపోటములు సహజమైనవి ప్రయత్నం చేస్తూ ముందుకు పోవాలని రాష్ట్ర జాతీయ స్థాయిలో గెలుపొంది జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ క్రీడా పోటీలలో 4 వందల మంది క్రీడా కారులు, 25 మంది టెక్నికల్ అఫిషియల్స్ పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి ఆర్టిస్టు అసోసియేషన్ సమావేశాన్ని విజయవంతం చేయాలి:

**సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ చారి**

*రామన్నపేట అక్టోబర్ 26 ప్రభాతవార్త*



వచ్చేనెల 2న యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్టిస్ట్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశాని విజయవంతం చేయాలని ఆర్టిస్ట్ అసోసియేషన్ జిల్లా ఉపా ధ్యక్షులు కొల్లోజు సోమ నరసింహ చారి (సుచిత్ర) పిలుపు నిచ్చారు. ఆదివారం విలేకరులతో మా ట్లాడుతూ రామన్నపేట మండల కేంద్రంలో నిర్వహించే ఈ సవ మావేశానికి యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్టిస్టులందరూ సకాలంలో సమావేశానికి హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆర్టిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారాల గురించి చర్చించడంతో పాటు అసోసియేషన్ అభివృద్ధికి తీసుకోవలసిన కార్యక్రమాలపై కార్యాచరణ ప్రణాళిక ఉంటుందని ఆయన తెలిపారు. దీంతోపాటు కార్యవర్గంలో మార్పులు, చేర్పులు ఉంటాయని తెలిపారు. ఉదయం 10 గంటలకే సమావేశం ప్రారంభమవుతుందని, ఆలస్యం చేయకుండా, గైర్హాజరు కాకుండా అందరూ సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

# గ్రామపంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికైన నకిరేకంటి రాము

*రామన్నపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త*



గ్రామపంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ( సిఐటియు ) రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రామన్నపేట పట్టణానికి చెందిన నకరేకంటి రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే రాష్ట్ర కమిటీ సభ్యులుగా బందెల భిక్షం ఎన్నికయ్యారు. గత రెండు రోజులుగా మహబూబాద్ జిల్లా గార్ల మండలంలో జరిగిన గ్రామపం చా యతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహాసభల్లో పాల్గొన్న ప్రతినిధులు నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి హాజరైన ప్రతినిధి బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం నకిరేకంటి రాము యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు కొనసాగిస్తున్నారు. వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొనే సమస్యలపై పోరాటం చేస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని అన్నారు. పారిశుధ్య కార్మికులకు ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని, సంక్షేమ ఆరోగ్య భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికుల హక్కుల కోసం కార్మికులంతా ఏకతాటిపై సిఐటియు చేసే పోరాటాల్లో మమేకం కావాలని పిలుపునిచ్చారు.

# పెన్షనర్లు ఐక్యంగా సంఘ అభివృద్ధికి కృషి చేయాలి

*మిర్యాలగూడ. అక్టోబర్ 26 ప్రభాతవార్త*

పెన్షనర్లకు అన్యాయం చేసే వాలిడేషన్ చట్టాన్ని రద్దు చేయాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్.అరుణ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక యుటిఎఫ్ భవనంలో ఆ సంఘం డివిజన్ మహాసభ డివిజన్ అధ్యక్షులు జి. సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2026 జనవరి 1 నుంచి కేంద్ర ప్రభుత్వం పాత పెన్షన్ దారులకు బెనిఫిట్స్ ఇవ్వకుండా కొత్తగా రిటైర్మెంట్ అయిన వారికి మాత్రమే బెనిఫిట్ ఇస్తామని చట్టాన్ని,ఈ చట్టం వల్ల పాత పెన్షన్ దారులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈపీఎస్ పెన్షన్ దారులకు కనీస వేతనం 9వేలు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెన్షన్ యాక్ట్ మే 2025ను కేంద్రం వెంటనే రద్దు చేయాలన్నారు. ఈపీఎస్ పెన్షన్ దారులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. గ్రాడ్ డ్యూటీని కేంద్రం చెల్లిస్తున్న మాదిరిగా 20 లక్షలు చెల్లించాలని సూచించారు. సివిపి మినహాయింపులను 12 సంవత్సరాలకు కుదించాలన్నారు. 398 వేతనంతో పనిచేసిన టీచర్లకు నేషనల్ ఇంక్రిమెంట్ ఇచ్చి పెన్షన్ బెనిఫిట్స్



ఇవ్వాలన్నారు. ఈ కుబేర్ లో పెండింగ్ బిల్లులను చెల్లించాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్షనర్ల సమస్యలకు పరిష్కారం కోసం భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పెన్షనర్లు ఐక్యంగా ఉండి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నూకల జగదీశ్ చంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు వాడపల్లి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు పరిమి రామ అవతారం, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, జి రామచంద్రరావు, లక్షీ మ్మనారాయణ, రమణారెడ్డి, సత్యనారాయణ రావు, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# పతంజలి నిత్య యోగ సాధకులకు అవార్డులు

*మిర్యాలగూడ. అక్టోబర్ 26 ప్రభాతవార్త*

పట్టణంలోని పతంజలి నిత్య యోగ సాధకులకు రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రదర్శన అవార్డు దక్కినట్లు సంస్థ ప్రధాన కార్యదర్శి కోలా సైదులుముదిరాజ్ ఆదివారం తెలిపారు. ఇటీవల నకిరేకల్ పట్టణంలో ఆనందోబ్రహ్మ రాష్ట్ర స్థాయి యోగా ప్రదర్శన పోటీలు జరగ్గా, చైతన్య నగర్ పతంజలి యోగా సంస్థ సాధకులు ఎం. రమ, దోమలపల్లి సౌమ్య, హన్షిత్, మోక్షి త్ లు ఉత్తమ ప్రదర్శనలతో విజేతలుగా నిలిచారు. వీరికి సంస్థ ప్రతినిధులుమెడల్స్, సర్టిఫికేట్లు, ట్రోఫీలు అందజేయగా మిర్యాలగూడ యోగా శిక్షకులు, క్లబ్ సభ్యులు ఆదివారం అభినందనలు తెలిపారు. భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాం క్షి ంచారు. కార్యక్రమంలో దోవ ఎలపల్లి నాగయ్య, దుస్స శ్రీనివాస్, సింగు రాంబాబు, తవుడోజు పిచ్చయ్య, ఎం సరిత, ఎస్ విజయ, పి అరుణ బి జ్యోతి తదితరులు



## ఘనంగా ధన్వంతరి దేవి జయంతి వేడుకలు

**చిట్యాల, అక్టోబర్ 26 ప్రభాతవార్త :**



నాయి బ్రాహ్మణుల ఆరాధ్య దైవమైన శ్రీ ధన్వంతరి దేవి జయంతి వేడుకలను నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షుడు మేడిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కురుమిళ్ళ శ్రీనివాస్ హాజరై శ్రీ ధన్వంతరి దేవి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ధూప దీప నైవేద్యాలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, కోశాధికారి తంగళ్ళపల్లి జ్ఞానేందర్, స్పోక్ పర్సన్ మురహరి సదానందం, ఉపాధ్యక్షులు చిన్న సంపత్, విజయగిరి నరేష్, గౌరవ సలహాదారు జంపాల తిరుపతి, టౌన్ అధ్యక్షుడు తూముల సంజీవ్, నాయకులు రాజు, సూత్రపు భాస్కర్, తూముల నరసింహా రావు, మేడిపల్లి రమేష్, మాదాసు నాగరాజు, తూముల కుమార్, స్వామి, దేవేందర్, మేడిపల్లి కనకయ్య, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం పంపిణీ

**భూపాలపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

ఆత్మీయత సేవా సొసైటి ఆధ్వర్యంలో ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక శాంతినగర్ లోని బానోతు వీధిలో



నివాసం ఉంటున్న షఫీ మెహిబుబి దంపతుల 11 సంవత్సరముల కుమారుడు మొయినుద్దీన్ గత కొంతకాలం గా శ్వాసకోస వ్యాధితో బాధపడుతున్నాడు. ఇప్పటికే ఈ పేద తల్లిదండ్రులు వారి కుమారుడిని వైద్యానికి చాలా ఖర్చుపెట్టారు. ఈ విషయం తెలుసుకున్న ఆత్మీయత సేవా సొసైటి సభ్యులు ఈ బాబు వైద్య ఖర్చులకు గాను 5000/ సహాయం చేయడం జరిగినది. ఇంకా ఎవరైనా దాతలు బాబుకి సహాయం చేయాలనుకుంటే వారి తండ్రికి ఫోన్ పే నెంబర్ 7032263631 ద్వారా సహాయం అందించగలరు. లేదా మా సొసైటి నెంబర్ 6300917229 చేసిన వారికి మేము అందించగలము. ఈ కార్యక్రమములో ఆత్మీయత సేవా సొసైటి అధ్యక్షులు బయ్యన మహేందర్, ప్రధాన కార్యదర్శి మాటూరి క్రాంతికుమార్, ఉపాధ్యక్షులు పఠాన్ షాకీర్, కార్యవర్గ సభ్యులు రూప్ సింగ్ పాల్గొనడం జరిగినది.

## నేడు సీసీఐ పత్తి కొనుగోళ్ల ప్రారంభం

**మార్కెట్ చైర్ పర్సన్ శ్రీదేవి**

**చిట్యాల, అక్టోబర్ 26 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ అగ్రోస్ కాటన్ మిల్ నందు సీసీఐ పత్తి కొనుగోలు సోమవారం ప్రారంభించడం జరుగుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ తెలిపారు. ఉదయం 9:30 గంటలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరుగుతుందని ఆమె తెలిపారు. కార్యక్రమానికి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రైతు సోదరులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ కోరారు.

## పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ గా రజనీకాంత్

**చిట్యాల, అక్టోబర్ 26 ప్రభాతవార్త:**



తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కోకన్వీనర్ గా కైలాపూర్ గ్రామానికి చెందిన చింతల రజనీకాంత్ ను నియమించారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర సంఘం కన్వీనర్ పుచ్చకాయల కృష్ణారెడ్డి ఓ లేఖలో పేర్కొన్నారు. భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా రజనీకాంత్ రైతు సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టారని తెలిపారు. ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర కోకన్వీనర్ గా నియమించినట్లు కృష్ణారెడ్డి తెలిపారు. తన సేవలను గుర్తించి, రాష్ట్ర కో కన్వీనర్ గా నియమించిన రాష్ట్ర నాయకులకు రజనీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు.

## అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఏవైఎస్ నాయకుడు కిరణ్ ఎంపిక

**చిట్యాల, అక్టోబర్ 26 ప్రభాతవార్త:**



మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం మండల సీనియర్ నాయకుడు గురుకుంట్ల కిరణ్ అంబేద్కర్ నేషనల్ అవార్డు కు ఎంపికైనట్లు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవోస్ వ్యవస్థాపకుడు, చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ తెలిపారు. చిట్యాల మండల అంబేద్కర్ యువజన సంఘంలో గత 15 సంవత్సరాలుగా చురుకుగా పనిచేస్తూ, బడుగు ,బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను విస్తృత పరిచినట్లు చెప్పారు. అలాగే అంబేద్కర్ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్తూ, మహనీయుల కార్యక్రమాలను నిర్వహించినట్లు వివరించారు. సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా మృతుల కుటుంబాలను పరామర్శించి, సహాయ సహకారాలు అందించారని చెప్పారు. దళితులపై, దళిత మహిళలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ వారికి అండగా కిరణ్ నిలబడ్డారని చెప్పారు. అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టారని, అతని సేవలను గుర్తించి, అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందని డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికైన గురుకుంట్ల కిరణ్ కు నవంబర్ 5న సిటీ కల్చరల్ సెంటర్ ఆడిటోరియం ఆర్టిసి క్రాస్ రోడ్ ముషీరాబాద్ వివేక నగర్ కవాడిగూడ హైదరాబాద్ లో ఈ అవార్డు అందించడం జరుగుతుందని తెలిపారు. తన సేవలను గుర్తించి, అవార్డు కు ఎంపిక చేసిన డాక్టర్ ఆకుల రమేష్ కు కిరణ్ కృతజ్ఞతలు తెలిపారు.

## సితార గ్రాండ్ పై వెంటనే చర్యలు తీసుకోవాలి

**భూపాలపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

జిల్లా కేంద్రంలోని సితార గ్రాండ్ హోటల్ లో ఆదివారం బిర్యానిలో చెడిపోయిన బిర్యాని అమ్ముతూ జనాల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని రేణుకుంట్ల మహేష్ మాదిగ తెలియజేసారు. ఆదివారం బాధితులు పుల్ల మహేష్ మొగుళ్లపల్లి హాస్టల్ లో ఉంటున్న వారి అబ్బాయి కోసం బిర్యానీ తీసుకువెళ్లగా ఓపెన్ చేసి వాళ్ళ బాబుకి తినిపించగా వెంటనే ఆ అబ్బాయి పూర్తిగా వామిటింగ్ చేసుకున్నాడని తెలిపారు. తీరా పూర్తిగా ఓపెన్ చేయగా బిర్యానీ మొత్తం పాడై పోయి జిగటగా చెడు వాసన వస్తూ ఉందని తెలిపారు. వెంటనే ఆ పార్సెల్ ని భూపాలపల్లి హోటల్ కి తీసుకురాగ యాజమాన్యం నిర్లక్ష్యంగా సమాధానం చెప్తూ ఏం చేసుకుంటావో చేసుకో అని పుల్ల మహేష్, వారి భార్య పైన దౌర్జన్యం చేసారు. తీసుకువచ్చిన పార్సెల్ కూడా గుంజుకుని దాన్ని బయట పడేసి అన్యాయం గా ప్రవర్తించారు. వెంటనే ఇలాంటి కల్తీ ఆహారం సరఫరా చేస్తున్న సితార గ్రాండ్ హోటల్ పై వెంటనే ఫుడ్ సేఫ్టీ అధికారులు, కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేసారు.. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ టీఎస్ భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి శీలపాక హరీష్ మాదిగ,, అడ్వకేట్ మంత్రి రాకేష్ మరియు బాధితులు పాల్గొన్నారు.






## తాత్కాలిక కోర్టు సముదాయానికి నూతన భవనం

**భూపాలపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తాత్కాలిక కోర్టు సముదాయానికి నూతన భవనం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రావణ్ రావు తెలిపారు. భూపాలపల్లి పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏడు కోర్టులు మంజూరు కాగా పలు ప్రదేశాల్లో అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి అన్నారు. బార్ అసోసియేషన్ విద్యుత్ మేరకు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ, సింగరేణి సి అండ్ ఎండి బలరాం, భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి సహకారంతో సింగరేణి సంబంధించిన కమ్యూనిటీ హాళ్లను తాత్కాలికంగా కేటాయించడం జరిగిందన్నారు. త్వరలో ఆర్టి కమ్యూనిటీ హాల్లో కోర్టు కొనసాగుతుందని వెల్లడించారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ నాయకులు సంఘం రవీందర్, మంగళపల్లి రాజ్ కుమార్ , భూక్య రమేష్ నాయక్ పాల్గొన్నారు.

## నేడు పెండెం కట్టయ్య వర్ధంతి

**నర్సంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త**



నేడు పెండెం కట్టయ్య వర్ధంతి వేడుకలను నిర్వహించనున్నట్లు నర్సంపేట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ తెలిపారు. ఆదివారం ఒక ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెండెం కట్టయ్య 28వ వర్ధంతి వేడుకలను పట్టణంలోని బస్టాండు ఎదురుగా గల కట్టయ్య విగ్రహం వద్ద నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి వర్ధంతి వేడుకను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ముత్తారం ఎఈగా బాధ్యతలు స్వీకరించిన దుర్శెట్టి రాజేందర్

**ముత్తారం, ప్రభాతవార్త:**



విద్యుత్ శాఖ ముత్తారం ఎఈగా దుర్శెట్టి రాజేందర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన నిర్మల్ జిల్లా నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎఈ దుర్శెట్టి రాజేందర్‌ను మంథని ఎడి కనకయ్య ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం ఎఈ రాజేందర్ మాట్లాడుతూ ముత్తారం మండలంలో విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా విద్యుత్ శాఖ ఉద్యోగులకు సహకరించాలని అన్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు సిసి కెమరాలు దోహదం

**ముత్తారం ఎస్ఐ ఎన్.రవి కుమార్**

**ముత్తారం, ప్రభాతవార్త:**

నేరాల నియంత్రణకు సిసి కెమరాలు దోహదపడుతాయని ముత్తారం ఎస్ఐ ఎన్.రవి కుమార్ అన్నారు. ముత్తారం మండల కేంద్రంలో మిర్చి వ్యాపారులు మారం శ్రీను, దేవేందర్ రెడ్డి, స్థానికులు గాదం శ్రీనివాస్, రాజుల సహకారంతో 3 సిసి కెమరాలను ఆదివారం అమర్చారు. ముత్తారం ఎస్ఐ ఎన్.రవికుమార్ సిసి కెమరాలను పరిశీలించి అనంతరం మాట్లాడారు. సిసి కెమరాల ఏర్పాటు ద్వారా ఏదైనా నేరం జరిగితే నిందితులను గుర్తించేందుకు వీలుగా ఉంటుందని, తద్వారా నేరాలను నియంత్రించవచ్చన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు.

# వైభవంగా శ్రీ రామ యజ్ఞ మహోత్సవాలు ప్రారంభం

**నేరేడుచర్ల అక్టోబర్ 26 ప్రభాతవార్త**

నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో కార్తీకమాసం సందర్భంగా మూడు రోజులపాటు నిర్వహిస్తున్న శ్రీరామ యజ్ఞ మహోత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభించారు, దాతల సహకారంతో సమకూర్చిన ఉత్సవ విగ్రహాలు, దేవతామూర్తుల ఆభరణాలను, గొడుగు, రామదండం, నూతన యజ్ఞోపవీతం,





తదితరాలు స్థానిక అయోధ్య రామాలయం లో ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మేళ తాళాలతో భక్తి కీర్తనలతో, జైశ్రీరామ్ నినాదాలతో శ్రీ కోదండ రామాలయానికి ఊరేగింపుగా వచ్చి ఉత్సవ విగ్రహాలకు, ఆభరణాలకు యజ్ఞోపవీతానికి, మకర తోరణం తదితరాలకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేసి సమర్పించారు, అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో ఆలయం కిటకిటలాడింది, అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను అందజేశారు, ఈ పూజా కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ఆలయ ధర్మకర్తలురాచకొండ నాగ మాధవరావు, రాచకొండ నరేష్, కొణతం చిన్న వెంకటరెడ్డి ,పులిజాల వెంకటరమణ రావు, నా గండ్ల శ్రీధర్, చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి, రాగిరెడ్డి గోపాల్ రెడ్డి,ఉప్పల కృపాకర్, గొల్ల సుధాకర్, యడవల్లి వెంకటరెడ్డి, జట్టి వెంకన్న, కొనతం చిన్న లచ్చిరెడ్డి, తాటికొండ వెంకటరెడ్డి, పొనుగోటి జంగారావు, నిమ్మగడ్డ సుబ్బారావు, గుండా సత్యనారాయణ, రాచకొండ విజయ్, కొప్పు లక్షీ ్మనారాయణ, సుధాకర్ రెడ్డి, కట్ట గణేష్ రెడ్డి, కొనతం నాగిరెడ్డి, సంకల మధ్దిసత్యనారాయణ రెడ్డి, తాళ్ల నరేందర్ రెడ్డి, చెరుకుపల్లి కిషోర్, ఆరే కృష్ణారెడ్డి, కొణతం రాంరెడ్డి, కొనతం నారాయణరెడ్డి, కందిబండ శ్రీనివాసరావు, తాటికొండ శ్రీరామ్ రెడ్డి, తాటికొండ సత్యనారాయణ రెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, మద్రు శ్రీనివాసరావు, కాలం సైదులు, పోలగాని భరత్, సైదాచారి, కాంపల్లి నర్సి రెడ్డి, కాంపల్లి నారాయణరెడ్డి, కట్ట జార్జి రెడ్డి, కుంకు మోహన్ రావు, శంకర్ రెడ్డి, ఈగ చిన్న శ్రీనివాసరావు, కొణతం విజయలక్షి ్మ, రాచకొండ శ్రీలక్షి ్మ, పొనుగోటి శోభ, అనిత, తడకమళ్ళ అరుణ, పార్వతి, వనజా రెడ్డి, చింతకుంట్ల లక్షి ్మ, నిమ్మగడ్డ అన్నపూర్ణ, తాటికొండ పుల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు

## ఉచితంగా కళ్లద్దాల పంపిణీ

**చిట్యాల రూరల్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం, స్వచ్ఛంద సేవా సంస్థలు ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నర్ర వినోద అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన నర్రా బుచ్చిరెడ్డి జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు నర్రా సురేందర్‌రెడ్డి, 199495 పదో తరగతి బ్యాచ్ మిత్రులతో కలిసి హైదరాబాద్ లోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యబృందం సౌజన్యంతో స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 15రోజుల క్రితం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 200 మందికిపైగా కంటి పరీక్షలు చేయించుకోగా, వారిలో 165 మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించారు. ఆదివారం చైర్పర్సన్ వినోద చేతుల మీదుగా లబ్ధిదారులకు ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై



అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించిన నర్రా సురేందర్‌రెడ్డిని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ నర్ర మోహన్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, జ్ఞానలత, బూరుగు వెంకన్న, మేడి నర్సింహ, రాచకొండ రఘు, నర్రా భిక్షం రెడ్డి, కొమరవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, చింతపల్లి వెంకన్న, రాచకొండ రఘు, మేడి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్గానిక్ శ్రీకృష్ణ మందిరంలో శివలింగం నూతన విగ్రహ ప్రతిష్టాపన





**చిట్యాల రూరల్, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

:చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామంలో ఆర్గానిక్ శ్రీకృష్ణ మందిరంలో ఆదివారం శివలింగం నూతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి ఆలయ ప్రాంగణంలో గణపతి పూజ, కలశస్థాపన, వేద పారాయణం, ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఆలయంలో శాస్త్రోక్తంగా శివలింగం నూతన విగ్రహం ప్రాణ ప్రతిష్ట చేశారు. అనంతరం హోమం కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక పాల్గొని శివలింగానికి అభిషేకాలు చేసి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో చిన్నారులతో నిర్వహించిన నృత్య ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆలయ నిర్వాహకులు భక్తుల కోసం కార్తీక వన భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పామనగుళ్ల వెంకటేశ్వర్లు, రాజేంద్రకుమార్, ప్రదీప్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, జలంధర్, నరేందర్, భిక్షం, బాలకృష్ణ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖనికి చెందిన ఐరవెల్లి స్వప్న క్యాన్సర్‌తో బాధ పడుతుండగా నీడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మన వంద రూపాయలు సమాజం కోసం గ్రూప్ నుంచి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆదివారం నీడ చ్వంద సంస్థ అధ్యక్షుడు పల్లెర్ల రమేష్ గౌడ్ బాధితురాలికి ఈ ఆర్థిక సహాయం అందజేశారు.




## వైభవంగా నాగేంద్రస్వామి వారికి అభిషేకములు,



**మేళ్ళచెర్వు అక్టోబర్ 26 ప్రభాత వా**

స్థానిక శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంబు శంభులింగేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక ఆదివారం నాగపంచమి సందర్భంగా శ్రీ నాగేంద్ర స్వామి వారికి అభిషేకములు, అర్చనలు, అనేక ఆరాధనలు వైభవంగా జరిగాయి. శ్రీ గోదా భూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయములో శ్రీ షిరిడి సాయిబాబ ఆలయములో, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీ దుర్గాదేవి ఆలయంలో శ్రీ నగర్కాలనీలో వేంచేసియున్న శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయములో ప్రియా నగర్ లో వేంచేసియున్న శ్రీ కోదండరామాలయములో శుక్రవారం కార్తీక మాసోత్సవ కార్యక్రమాలలో భాగంగా కార్తీక అభిషేకములు దీపారాధనలు, ఆకాశ దీప పూజలు, అనేక అర్చనలు, ఆరాధనలు, మంగళహారతులు, దైవనామ స్మరణ భజనలు వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమాలలో కార్యనిర్వాహణ అధికారి నాగెళ్ళ శంభిరెడ్డి, చైర్మన్, చాగం రెడ్డి శంభిరెడ్డి, కొంకపాక రాధకృష్ణ మూర్తి శర్మ, శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, యాతవాకిళ్ళ భాను కిరణ్ శర్మ, సుదర్శనం ప్రసాద చార్యులు, మోహన కృష్ణమా చార్యులు, నల్లాన్ చక్రవర్తులు వెంకట ప్రసాద చార్యులు, చెట్లూరి వాసు దేవ చార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజీ వెంకటనారాయణ, వామాదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారా చార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రాళ్లు కొట్టే కూలి మృతి

**గరిడేపల్లి,అక్టోబర్ 25, ప్రభాతవార్త :**



రాళ్లు కొడుతూ జీవనం సాగిస్తున్న ఒక కూలి ప్రమాదవశాత్తు రాళ్ల కోత మిషన్ మీద పడటంతో మృతి చెందిన సంఘటన ఆదివారం గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు అందించిన వివరాల మేరకు కల్మల చెరువు గ్రామానికి చెందిన చల్ల తిరుపతిరావు (38) గ్రామం సమీపంలో ఉన్న బండరాతి గుట్టపై రాళ్లు కొట్టుకుంటూ, కరెంటు మిషన్ తో రాళ్ళని కోస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం కూడా కరెంట్ మిషన్ తో రాళ్లను కోస్తూ ప్రమాదవశాత్తు ఆ మిషన్ తిరుపతిరావు కాలుపై పడి కాలు తెగిపోయింది. దీంతో ఈ విషయం తెలుసుకొని వెంటనే 108 వాహనంలో ఆసుపత్రికి తరలిస్తుండగా తీవ్ర రక్తస్రావం జరిగి మార్గమధ్యలో చనిపోయినట్లు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపారు. అయ్యప్ప స్వామి మాల ధరించి ఉన్న తిరుపతిరావు రోజు లాగే కూలి పనికి వెళ్ళాడు. రాళ్లను కోస్తున్న క్రమంలో రన్నింగ్ లో ఉన్న కరెంటు మిషన్ ప్రమాదవశాత్తు అతని కాలుపై పడి తెగింది. దీంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. గాయపడిన చలపతిరావును ఆసుపత్రికి తరలిస్తుండగా రక్తస్రావం ఆగకపోవడంతో మార్గమధ్యలోనే చనిపోయాడు. మృతుడు తిరుపతిరావు తల్లి చిట్టెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్ ఐ చలి కంటి నరేష్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కండ్లలో అవధులు లేని ఆనందం

**తుర్కపల్లి ,అక్టోబర్ 26 ప్రభాతవార్త:**

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కండ్లలో అవధులు లేని ఆనందం కనబడుతుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో మార్క సంధ్య వెంకటేష్‌ల ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పదేళ్లలో పిల్లలతో కిరాయి ఇండ్లలో వానకు,ఎండకు ఎండి కష్టాలు అనుభవించామని ఈ ప్రభుత్వంలో ఇల్లు కట్టుకోవడం ఆనందంగా ఉందని లబ్ధిదారులు ఆనందనికి అవధులు లేవని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ళను త్వరితగతిన పూర్తి చేసుకొని గృహప్రవేశాలు చేసుకోవాలని అన్నారు. గృహప్రవేశాలు చేసుకొని పేదోడి సొంతింటి కలను నెరవేర్చుకోవాలని అన్నారు.ఆలేరు నియోజకవర్గం అన్ని విధాలుగా ముందుకు పోతుందని అన్నారు.అధికారులు చాకచక్యంగా పనిచేస్తూ రాష్ట్రంలోనే ఆలేరు నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో ఉంచడం అభినందనీయమని అన్నారు.నూతన వరవడికి బీర్లఫౌండేషన్ ఆధ్వర్యంలో



నూతనగృహప్రవేశ దారులకు పట్టువస్త్రాలు,యాట పొట్టేలును అందజేయడం జరిగిందని అన్నారు.సొంతింటి కలసాకారం చేసుకొని మిగతావారు ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని అన్నారు. నియోజక వర్గంలో 3700ఇండ్లకుగాను 3700 ఇండ్లునిర్మాణంలో ఉండడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు ధనవత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## రైస్ మిల్లులతో రైతులకు మేలు ప్రభుత్వ విప్

**మోటకొండూర్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**



ధాన్యం దిగుబడి ఉన్న ప్రాంతాల్లో అధునాతన బాయిల్డ్ రైస్ మిల్లులను నెలకొల్పడంతో ఈ ప్రాంత రైతులకు మేలు చేకూరుతుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఇక్కుర్తి గ్రామంలో చామకూర శ్రీనివాస్‌రెడ్డి సుగుణ,కుమారుడు చామకూర శశిధర్ రెడ్డి సురేఖల ఆధ్వర్యంలో ఆగ్రో టెక్ అధునాతన చామకూర బాయిల్డ్ రైస్ మిల్లును ప్రారంభించారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రైస్ మిల్లర్లకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని,రైస్‌మిల్లర్ల సమస్యలు మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి తో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు మార్త వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులు డివిఎన్ రెడ్డి,బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ రాజేంద్రప్రసాద్,సభ్యులు ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంతం మోహన్‌రెడ్డి నెమ్మాని సుబ్రహ్మణ్యం,భూమండ్ల శ్రీనివాస్, భూమండ్ల ఇస్తారి,కార్తీక్,బాయిల్డ్ రైస్‌మిల్ అసోసియేషన్ సభ్యులు, చామకూర శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**ఆలేరు,అక్టోబర్ 26,ప్రభాతవార్త:**



ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన కట్కూరి అంజయ్య మృతి చెందడంతో కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ ఆదివారం ఆయన కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కుమ్మరిసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరి పరమేశ్వర్ టీవీ,మండల ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి సత్యనారాయణ, కొరుటూరి బాల్ రాజు,కట్కూరి సిద్ధులు,గంగాధరి మహేందర్,శరాజీపేట గ్రామ అధ్యక్షుడు శనిగరం రవీందర్,కొల్లూరు గ్రామ అధ్యక్షుడు కట్కూరి రవి,గొలనుకొండ అధ్యక్షుడు కట్కూరి బాలస్వామి,కట్కూరి కృష్ణమూర్తి, కట్కూరి గోపి,కట్కూరి కరుణాకర్,కట్కూరి అశోక్,కొల్లూరుగ్రామకులస్తులు, పెద్దలు తదిదరులు ఉన్నారు.

## నేడు మండల కేంద్రానికి మంత్రి రాక

**సభ ప్రాంగణంను పరిశీలన ప్రభుత్వ విప్**

**మోటకొండూర్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**



మోటకొండూర్ మండల కేంద్రంలో నేడు రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా మండల పరిషత్ కార్యాలయం,సబ్ రిజిస్టార్ తహసిల్దార్ కార్యాలయాల భవన నిర్మాణాలకు శంకుస్థాపనలు జరిగే ఏర్పాట్లను సభాప్రాంగణాన్ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల నుండి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు పర్యవేక్షించి తగుజాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు 320 మంది లబ్ధిదారులకు నేడు మంత్రి చేతుల మీదుగా పట్టాలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్యరెడ్డి, మాజీ వైస్‌చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్, కొంతం మోహన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరునిరఘునాథరాజు,గ్రామశాఖ అధ్యక్షుడు బుగ్గ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**తుర్కపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త:**



రైతులు దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు . నాణ్యమైన వడ్లను అమ్మి సరసమైన ధరను పొందాలని అన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా నిర్వాహకులు అధికారులు చూడాలని అన్నారు.ప్రభుత్వం రైతుల ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అలరించిన కూచిపూడి నృత్యం

**యాదగిరిగుట్ట,అక్టోబర్26,ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో ఆదివారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.హైదరాబాద్ అర్చన నృత్యం వారు ప్రదర్శించిన కూచిపూడి నృత్య కార్యక్రమంను భక్తుల అధిక సంఖ్యలో వీక్షించి ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా దేవస్థానం తరఫున ప్రత్యేకంగా ప్రశంసించి ప్రశంసా పత్రం అందజేశారు.




## భక్తులతో కిటకిటలాడిన యాదగిరి కొండ

**యాదగిరిగుట్ట,అక్టోబర్ 26,ప్రభాతవార్త:**



యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకునేందుకు కార్తీక మాసం ఆదివారం విశేషమైన రోజు కావడంతో రెండు రాష్ట్రాల నలుమూలన నుండి భక్తజనులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.భక్తులు ఉదయం నుండి రాత్రి వరకు స్వామివారి దర్శనం మొక్కులు చెల్లింపు కోసం యాదగిరిగుట్టకు






వస్తూనే ఉన్నారు.యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో అర్చకులు వేదక్తంగా నిత్యపూజలను నిర్వహించారు.కార్తీకమాసం సందర్భంగా భక్తులు స్వామివారి దర్శనానికి కుటుంబ సమేతంగా వచ్చి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు.అనంతరం ఆలయంలో జరిగే సుదర్శన నరసింహహోమం,సువర్ణ పుష్పార్చన,నిత్య కళ్యాణం, వేద ఆశీర్వచనం,సాయంత్రం జరిగిన వెండి జోడు మొక్కు సేవలో పాల్గొన్నారు. పవిత్ర కార్తీక మాసం సందర్భంగా కొండకిందగల సత్యనారాయణ స్వామి వ్రత పూజలలో పాల్గొన్నారు. కొండపైన అనుబంధ ఆలయమైన శివాలయంలో శ్రీపర్వత వర్ధిని సమేత రామలింగేశ్వరస్వామి వారిని భక్తులు దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు.

## రాజపేటలో ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రారంభించిన మదర్ డైరీ డైరెక్టర్ సందిల భాస్కర్ గౌడ్**


**రాజాపేట, అక్టోబర్26,ప్రభాతవార్త:**



రాజాపేట పాలసొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాన్ని మదర్ డైరీ డైరెక్టర్,రాజపేట పాల సొసైటీ చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్ ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద,మధ్య తరగతి రైతు కుటుంబాలు ఎదుర్కొంటున్న కంటి సమస్యలు సమయం లభించక ఆర్థిక ఇబ్బందులులాంటి కారణాలతో నిరక్ష్యంచేస్తున్న వారికి ఇలాంటి శిబిరాలు ఎంతో ఉపయోగపడ తాయన్నారు.శిబిరాలలో కంటి పరీక్షలు చేయించుకోవడానికి సులువుగా ఉంటుందని, నైరా కంటి దావఖాన వారి సౌజన్యంతో ఏర్పాటు చేసినట్లు వారికి కృతజ్ఞతలు చెప్పారు.కార్పొరేట్ హాస్పిటల్స్ స్థాయిలో పరీక్షలు నిర్వహించిన నైరా హాస్పిటల్ వారు పేద ప్రజలకు కోసం ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మేఘనా రెడ్డి, ఉదయ్ కుమార్,రాజు,రవళి,రాజాపేట ప్రముఖులు పాల్గొన్నారు. ఉచిత కంటి వైద్యశిబిరంలో రైతు కుటుంబాల సభ్యులకు అవసరమైన పరీక్షలు చేసి సలహాలు సూచనలు ఇచ్చి కంటిఅద్దాలు అందజేశారు.

## గాదరి కిశోర్ కుమార్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ నాయకుడు నిద్ర సంపత్ నాయుడు

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్26(ప్రభాత వార్త)*



అర్వపల్లి మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు నిద్ర సంపత్ నాయుడు తీవ్రంగా ఖండించారు. నిద్ర సంపత్ నాయుడు మాట్లాడుతూ ప్రజల మనసులు గెలుచుకున్న చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. అలాంటి ప్రజానాయకుడిపై వ్యక్తిగత స్థాయిలో వ్యాఖ్యలు చేయడం రాజకీయ సంస్కార రాహిత్యానికి నిదర్శనం. ప్రజాసేవలో పరాజయాన్ని జీర్ణించుకోలేని నాయకులు ఇలాంటి వ్యాఖ్యలకు దిగడం బాధాకరం," అని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇల ాంటి వ్యాఖ్యలు పునం ావృతమైతే కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్రంగా ప్రతిస్పందిస్తారని ఆయన హెచ్చరించారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి అభివృద్ధి, సేవా కార్యక్రమాలతో ప్రజల్లో విశ్వాసం పొందిన నాయకుడనీ. కాంగ్రెస్ కార్యకర్తలంతా కిరణ్ కుమార్ రెడ్డికి అండగా నిలుస్తారని నిద్ర సంపత్ నాయుడు స్పష్టం చేశారు.

## హస్త కళలను పరిశీలించిన నార్వే దేశీయుడు

*చౌటుప్పల్, అక్టోబర్ 26 (ప్రభాత వార్త)*

చేనేత వస్త్రాలు, ప్రాచీన హస్తకళలు, వెదురుతో తయారుచేసిన వస్తువులు అద్భుతంగా ఉన్నాయని నార్వేకి చెందిన లార్స్ నీల్సన్, ఫ్యాషన్ డిజైనర్ స్వాతి బింటే ప్రశంసించారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెంలో జాతీయ పురస్కార గ్రహీత దుద్యాల శంకర్ ఇంటిని ఆదివారం సందర్శించారు. ప్రకృతి నుంచి సేకరించిన మూలికలతో వస్త్రాలకు రంగులు అద్దే ప్రక్రియను, మగ్గంపై వస్త్రాలను నేసే విధానాన్ని వారు పరిశీలించారు. దండు మల్కాపురంలోని టెక్స్టైల్ పార్కులో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ కే కృష్ణమూర్తి నెలకొల్పిన హస్తకళల వర్క్ షాప్ మినీ క్రాఫ్స్ ను సందర్శించారు. ప్రాచీన చేనేత హస్తకళలైన బాతిక్ బ్లాకు స్క్రీన్ టై అండ్ డై పద్ధతుల్లో నేటి తరానికి అనుగుణంగా తయారు చేస్తున్న కాటన్ వస్త్రాలను పరిశీలించారు. మరుగున పడిపోతున్న ప్రాచీన కళలను వెలికి తీసి




పూర్వ వైభవం తేవడానికి కృషి చేస్తున్న కృష్ణమూర్తిని వారు అభినందించారు. వెదురుతో ఇళ్లను నిర్మించడంతోపాటు వివిధ రకాలుగా కళాకారుడు శ్రవణ్ తయారుచేసిన వినిమయ వస్తువులను వారు పరిశీలించారు. ప్రకృతికి నష్టం కలిగించకుండా చెట్లను నరకకుండా వెదురుతో నిత్యవసర వస్తువులు కళాఖండాలు సృష్టిస్తూ పర్యావరణానికి ఎంతో మేలు చేస్తున్న శ్రవన్ ను వారు అభినందించారు.

## దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

### బిజేపి జిల్లా నాయకులు రేగా సత్యనారాయణ డిమాండ్

*నేలకొండపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త:*



ఇటీవల వర్షాల వలన దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని బిజేపి జిల్లా నాయకులు రేగా సత్యనారాయణ డిమాండ్ చేసారు. ఈ నెల 31 వ తేదీన చేపట్టనున్న రన్ ఫర్ యూనిటీ (ఐక్యతా పరుగు) కార్యక్రమంను విజయవవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.ఆదివారం నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో ఇటీవల కురిసిన వర్షాల వలన దెబ్బతిన్న వరి, ఇతర పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం, కొత్త కొత్తూరు గ్రామంలో జరిగిన సమావేశంలో బిజేపి జిల్లా నాయకులు రేగా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతీ పండుగను దేశ ఐక్యతను బలపరిచే వేదికగా మార్చుకోవాలని ఆయన చెప్పారు. జీఎస్టీ మార్పులను ప్రజలకు వివరించాలని ఆయన అన్నారు. ఈ నెల 31వ తేదీన సర్దార్ వల్లాబాయ్ పటేల్ జయంతి సందర్భంగా జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మండల నాయకులు కళ్యాణం నాగేశ్వరరావు, సయ్యద్ మోహినుద్దీన్ పిటల సూరిబాబు, గెల్లా నాగసాయి, కందరబోయిన గోపి, కొండా హర్ష, తేజావత్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వజ్ర మహలక్ష్మీ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించిన దయాకర్ రెడ్డి

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 26( ప్రభాత వార్త)*

వినియోగదారులకు నాణ్యమైన ఇంధనాన్ని అందించి మన్ననలు పొందాలని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు.తిరుమలాయపాలెం మండలంలోని పాతర్లపాడు గ్రామంలో వజ్ర మహాలక్షి ్మ ఫిల్లింగ్ స్టేషన్ పేరుతో నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ పెట్రోలు బంకు ను ఆదివారం ఆయన చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మకంతో బంకుకి వచ్చిన వినియోగదారుడు దేవుడితో సమానమని,వారికి ఖచ్చితమైన సేవలు అందించి అభిమానాన్ని చూరగొన్నప్పుడే వ్యాపార వృద్ధి సాధ్యమవుతుందనితెలిపారునాగయ్య,సేల్స్ ఆఫీసర్ బొడ్డు బావన,పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం విజయవంతం

*నేలకొండపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త:*



నూతక్కి గంగాధర్ రావు ఫౌండేషన్, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం (రావెళ్ళ సత్యనారాయణ భవన్ ) నందు జరిగిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిభిరం సంపూర్ణంగా విజయవంతమైంది. సియాన్ క్యాన్సర్ క్లినిక్, శ్యామ్ హాస్పిటల్ వారి సహకారంతో ఈ వైద్య శిభిరం నిర్వహించారు. ఈ వైద్య శిభిరంలో అధునాతన వైద్య పరికరాలతో వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిభిరంలో 176 మందికి ఓరల్ స్క్రీనింగ్, పాప్ స్మియర్ పరీక్షల వైద్య సేవలు అందించారు. వీరిలో 68 మంది పురుషులు, 108 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రేడియేషన్ ఆంకాలజిస్ట్ వైద్యులు డాక్టర్ టి.రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో ఆరోగ్యకరమైన జీవన విధానం పాటించాలని ఆయన చెప్పారు. గుట్కాలు, పాన్ పరాగ్ లు, ఆల్కహాలు, ధూమపానం జోలికి వెళ్ళవద్దని ఆయన చెప్పారు. వేపుడు కూరలుకు దూరంగా ఉండాలని, ఇంటి ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన చెప్పారు. క్రమశిక్షణాయుతమైన జీవితం గడపాలని, నిత్యం శారీరక శ్రమ చేయాలని డాక్టర్ శ్యామ్ చెప్పారు. ఈ వైద్య శిభిరంలో టెక్నీషియన్లు దయాకర్ గడ్డం, కిరణ్ సింగ్ ,సాయికుమార్ , కే.సుజాత, ఈగ అనిల్ కుమార్, వసుంధర వోకేషనల్ విద్యార్థులు వైద్య సహకారం అందించారు. అలాగే, గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, తానిషా రోగులకు బిపి చెకప్ చేసి వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిభిరంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షులు ఏటుకూరి వెంకట రామారావు, ఎన్జీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కే.వి రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు జాయింట్ సెక్రెటరీ చెరువు నరసింహారావు, సభ్యులు షేక్. జమాల్ పాషా, మందడపు శ్రీనివాసరావు, కొంగర నారాయణరావు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్ ,భూక్య కృష్ణ, ఎం నరసింహారావు, కోదండ రామారావు, షేక్. అబ్దుల్ రహీం, సామల మల్లికార్జునరావు, కొత్త శేఖర్, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ కోశాధికారి దండా రవీందర్, కార్యదర్శి జీవీ రమణ గుప్తా, సభ్యులు నంచర్ల దేవి ప్రసాద్, ఓరుగంటి నారాయణరావు, తెల్లగొర్ల లింగస్వామి, తిరపతయ్య, కోడూరి వెంకటాచారి, మందడి వెంకటేశ్వరరావు, వల్లంచర్ల భాస్కరరావు, భాస్కర్ రెడ్డి, రమేష్ ,సైదులు, లెనిన్ ,ఖాసిం, లక్ష ్మయ్య చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## సూర్యభగవానుని ఆలయంలో మహా సౌర హోమం

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్26(ప్రభాత వార్త)*



మండల పరిధిలోని తిమ్మాపురం సూర్య దేవాలయంలో ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజామున ఉషా పద్మిని ఛాయా సమేత సూర్యనారాయణ స్వామికి అర్చన అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం యాగశాలలో సౌర హోమం నిర్వహించారు. కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు రజిత జనార్ధన్, గణపురం నరేష్, సత్యనారాయణ, యాదగిరి, లక్ష ్మయ్య, అర్చకులు బీమ్, అంకిత్ పాండే లు పాల్గొన్నారు

## గాదరి కిశోర్ కుమార్‌పై కాంగ్రెస్ ఆరోపణలు నిరాధారం

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్26(ప్రభాత వార్త )*



అర్వపల్లిలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు, మాజీ సర్పంచ్ మొరిశెట్టి ఉపేందర్ మాట్లాడుతూ –పదేళ్ల కాలంలో తుంగతుర్తి నియోజకవర్గాన్ని హత్యా రాజక ీయాలకు దూరంగా ఉంచిన మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ అభివృద్ధికి మార్గదర్శిగా నిలిచిన డా. గాదరి కిశోర్ కుమార్‌పై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిప ారు. గోదావరి జలాలను నిరా టంకంగా తెచ్చి ప్రతి పంటకు సాగునీరు అందేలా చేసిన కృషిని కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. గోదావరి జలాలతో తుంగతుర్తిని ఆకుపచ్చని నియోజకవర్గంగా మార్చిన వ్యక్తి డా. కిశోర్ కుమార్ అని మొరిశెట్టి ఉపేందర్ పేర్కొన్నారు. ఉన్నత విద్యావంతుడైన కిశోర్ కుమార్ అధికారులతో సమన్వయం చేస్తూ నియోజకవర్గానికి అధిక నిధులు రప్పించారని, జాతీయ రహదారులు మంజూరు చేయించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి శ్రమించారని మొరిశెట్టి ఉపేందర్ తెలిపారు. కిశోర్ కుమార్ నాయకత్వంలోనే నియోజకవర్గం అన్ని రంగాల్లో సుస్థిర అభివృద్ధి సాధించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొప్పుల సోమిరెడ్డి, పున్న హరి ప్రసాద్, కుంభం ఉషారాణి నాగరాజు, పెద్ది శ్రీనివాస్, కోటమర్తి మల్లయ్య, నిమ్మల యాదయ్య, బొమ్మెరబోయిన వెంకన్న, లొడంగి నాగరాజు, కుంభం నాగరాజు, నిమ్మల సందీప్, కుంభ మహేష్, సీహెచ్. సురేష్, బట్టమేకల వెంకన్న, చింతల సైదులు, గీస నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

*.తిరుమలాయపాలెం, అక్టోబరు 26(ప్రభాత వార్త*

)తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు గ్రామానికి చెందిన దీకొండ కృష్ణకాంత్,లక్షి ్మ మోనిక వివాహం ఆదివారం కేశావాపురం క్రాస్ రోడ్ లోని అనూష గార్డెన్స్ లో అంగరంగవైభవంగా జరిగింది.

## కాకతీయుల శిల్పకళ నైపుణ్యం అద్భుతంత్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ

*అక్టోబర్ 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:కాకతీయుల కళ నైపుణ్యానికి ప్రతి ఒక్క శిల్పం అద్దం పడుతుందని త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ సతీమణి అనిత వర్మఅన్నారు . వరంగల్ లో ఉన్న పర్యాటక క్షేత్రాలను వీక్షి ంచడానికి రెండు రోజుల పర్యటనలో భాగంగా త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ దంపతులు శనివారం హన్మకొండ, నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్ కు విచ్చేసినారు . వారిని ఆదివారం ఎన్పీడీసీఎల్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి పూల బొకే , శాలువా , మెమోంటో తో సత్కరించారు . మొదటగా త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ హన్మకొండలోని వేయి స్తంభాల గుడిని సందర్శించారు. ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ మహా రుద్రాభిషేకం రుద్రేశ్వర స్వామివారికి జరిపించి, ఆశీర్వచనం చేసి ,తీర్థ ప్రసాదాలు అందచేశారు . కాకతీయుల కళ కండాలను నిశితంగా పరిశీలించారు . అద్భుత కళ నైపుణ్యానికి నిదర్శనం వేయి స్తంభాల గుడి అని కొనియాడారు . చరిత్ర భవిష్యత్ తరాలకు ఎన్నో అంశాలను తెలియజేస్తుందని చెప్పారు. జీవకళ ఉన్న శిల్ప కళాకృతులకు మరో రూపమే వేయి స్తంభాల గుడి అని కితాబు నిచ్చారు. ఎంతో ఘన చరిత్ర గల వేయి స్తంభాల గుడి సందర్శించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం భద్రకాళి భవాని మాత ఆలయాన్ని దర్శించుకున్నారు. భద్రకాళి ప్రధాన అర్చకులు శేషు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శేషు ఆశీర్వచనం జరిపించారు. తదనంతరం వరంగల్ లోని ప్రసిద్ధి చెందిన ఓరుగల్లు కోటను సందర్శించారు. అక్కడ ఉన్న గైడ్ వరంగల్ కోట గురించి వివరించారు . మూడు కోటల ప్రాకారాలు వాటి చరిత్ర గురించి సవివరంగా తెలియజేసారు . ఈ కార్యక్రమంలో వరంగల్ ఎస్ఈ కె . గౌతమ్ రెడ్డి , డి .ఈ లు సాంబరెడ్డి , మల్లికార్జున్ , ఏ.డి.ఈ పి.మల్లికార్జున్ తదితరులు

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

*అక్టోబర్ 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారికి అర్థమయ్యే రీతిలో వివరించాలని కాంగ్రెస్ సేవాదళ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ పిలుపునిచ్చారు. ప్రతినెలా చివరి ఆదివారం రోజున ఆవిష్కరించే కాంగ్రెస్ సేవాదళ్ జెండా పండుగను హనుమకొండ లో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బొచ్చు చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ముందుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల సోమయ్య, రాష్ట్ర సేవాదళ్ ఇన్స్పెక్టర్ పల్లపు యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు గోవిందు మహనామ, జిల్లెల్ల కృష్ణమూర్తి, జిల్లా జనరల్ సెక్రెటరీ తాటికొండ ప్రసాద్, పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షులు తాళ్లపల్లి రాజు, మేకల భరత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రంలో 119 నియోజకవర్గాలలో ఎక్కడా లేని అభివృద్ధిలో స్టేషన్ఘన్పూర్ లోనే

### ధర్మసాగర్ మండలాధ్యక్షుడు గుర్రపు రాజేంద్రప్రసాద్



*ధర్మసాగర్ అక్టోబర్ 26 (ప్రభాతవార్త):*

తెలంగాణ రాష్ట్రంలో 119 నియోజకవర్గాలలో ఎక్కడా లేని అభివృద్ధి కేవలం స్టేషన్ నియోజకవర్గం లోనే మాజీ ఉపముఖ్యమంత్రి ప్రస్తుత స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వల్లే సాధ్యమైందని ధర్మసాగర్ మండలాధ్యక్షుడు గుర్రపు రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆదివారం ధర్మసాగర్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో 1388.57 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని కేవలం ధర్మసాగర్ మండలంలో టి ఆర్ అండ్ బి హామ్ ప్రోగ్రాంలో 91.55 కిలోమీటర్ల రోడ్ల అభివృద్ధికి గాను 171 కోట్ల రూపాయల పనులు జరిగాయనీ అన్నారు. ప్రతిపక్షాలు కేవలం అభివృద్ధిని ఓర్వలేకనే అనవసరపు మాటలు మాట్లాడుతున్నారని స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఏ ఎలక్షన్స్ వచ్చిన ఎగరడం ఖాయమని ఆయన అన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీ రాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొల్లెద్దు పాపిరెడ్డి తోట నాగరాజుఎర్రబెల్లి శరత్ చంద్ర ప్రసాద్ ఏఎంసి డైరెక్టర్ బొడ్డు ప్రదీప్ కుమార్ పిఏసిఎస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్ రాజుగారి రఘు మహమ్మద్ యాసిన్ జాలిగాపు దుర్గయ్య రావుల వెంకటరెడ్డి మాచర్ల రవి బొడ్డు ప్రేమ్ రాజ్ మంద ఆరోగ్యం పాష జక్కుల సారయ్య రవీందర్ మల్లేష్ యువ నాయకులు ల్యాగ సందీప్ విన్ను ప్రశాంత్ మహిళా నాయకులు అంకం రాజకుమారి అనురాధ ఠాకూర్ మొట్ట యామిని తదితరులు పాల్గొన్నారు.

## మహా రుద్ర యాగ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

*పరకాల అక్టోబర్ 26 (ప్రభాత వార్త )*

కార్తీక మాస మహా రుద్ర యాగ మహోత్సవ ఏర్పాట్లను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పరిశీలించారు.ఆదివారం పరకాల పట్టణంలోని పశువుల సంత మైదానంలో నవంబర్ 3న నిర్వహించనున్న కార్తిక మాస మహా రుద్ర యాగ ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అధికారులు, నిర్వాహకులు, సేవా సంస్థల ప్రతినిధులతో ఏర్పాట్లపై సమీక్షి ంచారు. అనంతరం యాగ శాల, భక్తుల వసతి, పార్కింగ్, తాగునీటి వంటి సదుపాయాలను సక్రమంగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు.యాగం ఘనంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు అవసరమైన సహకారాలు అందజేస్తానని అన్నారు.అన్ని



శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ మహారుద్రయాగ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పరకాల పట్టణానికి చెందిన శ్రీ భవాని కుంకుమేశ్వరాలయానికి చెందిన భూమిపై గత కొన్ని సంవత్సరాలుగా సాగుతున్న ఆక్రమణ యత్నాలకు తాజాగా ముగింపు పలికిందని అన్నారు.భూమి సర్వే నంబర్ 991 లోని 4.11 ఎకరాల భూమి దేవస్థానానికి చెందినదని ప్రభుత్వం అధికారం గా ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొంతూరిపై మమకారంవైకుంఠ రథం, బాడీ ఫ్రీజర్ వితరణ

పరకాల అక్టోబర్ 26 (ప్రభాత వార్త ) మనిషి భోగభాగ్య వైభోవాలతో విలాసవంతమైన జీవితాన్నాన్ని గడిపినా.. కటిక దరిద్రంలో పూరి గుడిసెలో జీవించినా.. చివరకు అందరి గమ్యం ఒకటే. ధనికుడైనా, పేదవాడైనా అందరికీ ఆరు అడుగుల స్థలంలో పూడ్చి పెట్టాల్సిందే.. లేదంటే దహనం చేయాల్సిందే. జీవి విడిచిన మనిషికి తరతమ భేదం లేకుండా, గౌరవప్రదంగా వీడ్కోలు పలకాన్నదే ఖిబాల్య మిత్రుల' లక్ష్యం. 'ఆఖరి మజిలీ'లో వారికి కుటుంబ సభ్యులు సంప్రదాయబద్ధంగా అంతిమ సంస్కారాలు నిర్వహించి, గౌరవప్రదంగా సాగనంపాలనే ఉద్దేశంతో శాయంపేట మండలం గట్ల కానిపర్తి గ్రామపంచాయతీ కార్యదర్శికి తమ వంతు సాయాన్ని అందించారు. శాయంపేట మండలంలోని గట్ల కానిపర్తి గ్రామంలో బాల్యమిత్రులు వైకుంఠ రథం, మైక్ సెట్, బాడీ ఫ్రీజర్ ను ఆదివారం గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ కు అందజేశారుతోట సుదర్శన్, బండారి రాజేశ్వరి ముప్పిడి కృష్ణా ర్జున రెడ్డి,మార్త బిక్షపతి ,అనంతుల సారంగపాణి,బుద్దె సదానందం, మాజీ సర్పంచ్ బొమ్మకంటి



సాంబయ్య,గుర్రం అశోక్, బత్తిని సత్యనారాయణ, బొమ్మకంటి పోశాలు, రాజకొమురయ్య, కుసుమ మల్లయ్య ,గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు బొమ్మకంటి ముత్యాలు, నాగరాజు, సముద్రాల లింగమూర్తి బొమ్మకంటి రాజేందర్,శ్రీకాంత్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం అర్ధరాత్రి పోలీసుల వాహన తనిఖీలు

*పాల్వంచ రూరల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల రూరల్ పరిధిలోని జాతీయ రహదారులపై పోలీసులు ఆధ్వర్యంలో చైతన్యం డ్రగ్స్ పై అలాగే భద్రాద్రి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడం కోసం శనివారం అర్ధరాత్రి పోలీసుల ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.

## అరుదైన కిడ్నీ సమస్యతో బాధపడుతున్న గర్భిణిని కాపాడిన మెడికవర్ హాస్పిటల్ బృందం

*ప్రభాతవార్త సుబేదారి :*

అరుదైన కిడ్నీ సమస్యతో తీవ్రమైన పరిస్థితిలో ఉన్న ఎనిమిదో నెల గర్భిణిని వరంగల్ మెడికవర్ హాస్పిటల్ వైద్య బృందం సమన్వయంతో విజయవంతంగా కాపాడారు.24 ఏళ్ల గర్భిణి ఒక్కసారిగా తీవ్రమైన కుడి ప్రక్క నొప్పితో పాటు రెండు రోజులుగా మూత్రంలో రక్తం రావడం వంటి లక్షణాలతో ఆసుపత్రికి చేరుకున్నారు.ప్రాథమిక పరీక్షల అనంతరం డాక్టర్ అమిత అలుగోజు కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ నేతృత్వంలోని ప్రసూతి గైనకాలజీ వైద్య బృందం రోగిని సమగ్రంగా పరిశీలించింది. అత్యవసరంగా చేసిన అల్ట్రాసౌండ్ మరియు ఎంఆర్ఐ స్కాన్‌లలో రోగికి రైట్ రీనల్ వీన్ థ్రాంబోసిస్, భారీ కిడ్నీ మాస్ మరియు తీవ్రమైన రక్తహీనత ఉన్నట్లు గుర్తించారు.తక్షణమే రోగిని ఆసుపత్రిలో చేర్చి రక్తహీనతను సరిచేయడానికి చికిత్స ప్రారంభించారు. ఈ వ్యాధి గర్భిణుల్లో ప్రాణాపాయ పరిస్థితులకు దారితీసే ప్రమాదం ఉన్నందున, చాలా సందర్భాల్లో ముందస్తు ప్రసవం లేదా కిడ్నీ తొలగింపు (నెఫ్రెక్టమీ) అవసరమవుతుంది.మెడికవర్ హాస్పిటల్ నిపుణుల బృందం ఇంటెన్సివిస్ట్, ఫిజిషియన్, యూరాలజిస్ట్, నెఫ్రాలజిస్ట్ లతో కూడిన బహుళ వైద్య విభాగాల సమన్వయంతో రోగికి కన్జర్వేటివ్ మెడికల్ మేనేజ్‌మెంట్ ద్వారా అధునాతన ఐసీయూ సదుపాయంలో చికిత్స చేసింది.నిరంతర పర్యవేక్షణ మరియు సమగ్ర చికిత్స ఫలితంగా రోగి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడింది.రెండు వారాల తర్వాత ఆమె ఆరోగ్యవంతమైన బిడ్డకు సిజేరియన్ ద్వారా జన్మనిచ్చారు. తల్లి మరియు శిశువు ఇద్దరూ పూర్తిగా కోలుకొని ఎటువంటి శస్త్రచికిత్సా పరమైన సమస్యలు లేకుండా డిశ్చార్జ్ అయ్యారు.

## విరాట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవయవ దానం పై అవగాహన ర్యాలీ

*.ప్రభాతవార్త సుబేదారి*

..: అవయవ దానం పై అవగాహన కల్పించేందుకు వీరట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 29వ తేదీ (బుధవారం) ఉదయం 11 గంటలకు అవయవ దానం ర్యాలీ నిర్వహించబడనుంది.ఈ ర్యాలీ వాగ్దేవి డిగ్రీ !! పీజీ కాలేజ్ నుండి ప్రారంభమై పబ్లిక్ గార్డెన్, హన్మకొండ వరకు కొనసాగుతుంది.ఫౌండేషన్ ప్రతినిధులు యష్ వీరగోని మాట్లాడుతూ !"ప్రతి వ్యక్తి అవయవ దానం చేస్తే, ఎనిమిది మంది జీవితాలు రక్షి ంచవచ్చు. ప్రేమ, ఆశ, జీవితాన్ని పంచుకుందాం. మనం మరొకరికి రెండో అవకాశం ఇవ్వగలం" అని తెలిపారు.ర్యాలీ లో భాగంగా "అవయవం దానం చేసి హీరోగా మిగిలిపో" అనే నినాదంతో విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొననున్నారు. సంప్రదించండి: విరాట్ ఫౌండేషన్ఫోన్: 91000 11770జీవితాన్ని పంచండి – అవయవాలు దానం చేయండి!దాత అవండి, ప్రాణాలను రక్షి ంచండి

## కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

*ప్రభాతవార్త సుబేదారి :*



హనుమకొండ పెద్దమ్మగడ్డ సమీపంలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. ఎంపీసీ, బైపీసీ విద్యార్థినులకు అందిస్తున్న నీట్, జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్ కోచింగ్ గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కళాశాలలోని కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు. అదేవిధంగా కిచెన్ షెడ్ ను పరిశీలించి విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజన సౌకర్యాన్ని కల్పిస్తున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా డిటిడిఓ ప్రేమ కళ, ఆర్సిఓ డీఎస్ వెంకన్న, ప్రిన్సిపల్ పద్మిని, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ దెబ్బకు రైతు విల విల

గోవిందరావుపేట ప్రభాతవార్త




మొంథా తుఫాన్ ప్రభావంతో మండలంలో ఉన్న రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మొంథా తుఫాన్ దెబ్బతో శనివారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి వరి రైతన్న విలవిల లాడుతున్నాడు. ఆదివారం మండలంలోనిపసర, చల్వాయి, గోవిందరావుపేట, మొద్దుల గూడెం, గాంధీ నగర్ లక్ష్మీపురం, నేతాజీ నగర్ తదితర గ్రామాల్లో స్వల్పకాలిక రకాలైన వరి వంగడాలను వరి కోతలు కోసిన రైతులు తమ ధాన్యాన్ని ఉదయం పూట ఆరబోస్తూ, సాయంత్రం పూట పోగుచేస్తూ అవస్థలు పడుతున్నారు. సాధారణంగా రైతులు ఒకసారి ధాన్యాన్ని ఆరబోస్తే పూర్తిగా ఆరినాక కుప్పగా చేసుకొని శుభ్రం చేసుకుంటారు. తుఫాన్ ప్రభావంతో పరిస్థితులు అంతగా అనుకూలంగా లేకపోవడంతో, ఆకాశంలో మబ్బులు వస్తుండడంతో ఎక్కడ ధాన్యం తడిసిపోతుందో, వర్షపు వరదలకు కొట్టుకుపోతుందో అన్న భయం రైతులను వెంటాడుతోంది. ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో, ప్రారంభించకపోవడంతో వర్షం పడితే కప్పడానికి టార్పాలిన్స్ లేకపోవడం లేక, రైతులు అవస్థ పడుతున్నారు. చేతి కాడికి వచ్చిన పంట నోటి దాకా రాదేమోనన్న భయం రైతులు వ్యక్తం చేస్తున్నారు. తుఫాను ప్రభావం మరో రెండు మూడు రోజులు ఉంటుందన్న వార్త కథనాలతో రైతులు హడలిపోతున్నారు. మరికొంత ఏరియాలో వరి కోతలు కోసేందుకు సిద్ధంగా ఉండడంతో, తుఫాన్ ప్రభావంతోఅలెర్ట్ రైతులు కోతలను నిలిపివేశారు. వెంటనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఖరీదు చేసిన ధాన్యాన్ని కాంట వేయించి వెంటనే తరలించే విధంగా ఏర్పాటు చేయాలని రైతులు రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

## స్థానిక సంస్థల గెలుపే లక్ష్యంగా ముందుకు పోతాం

వెంకటాపురం,ప్రభాతవార్త

మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలుపుమేరకు ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహమూర్తి గులాబీ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంప రాంబాబు మాట్లాడుతూ..స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో వాడవాడనా గులాబీ జెండా ఎగరేలా ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త పార్టీ కోసం సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రజలను,రైతులను నట్టేట మోసం చేసిందన్నారు. ప్రతి కార్యకర్త ఎంతో బాధ్యతగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహ మూర్తి, ముదుంబా శ్రీనివాస్,అధికార ప్రతినిధి దర్ర దామోదర్,ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్,యువ నాయకులు గద్దం వివేక్,మాచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్,యూత్ అధ్యక్షులు కొండపర్తి నాని,మాజీ వార్డు సభ్యులు కిరణ్,రాజేష్,కన్నా రెడ్డి,మహిళా అధ్యక్షురాలు పెనుమత్స మాధురి,తదితరులు పాల్గొన్నారు.




## పురుగు మందు తాగి యువకుడు ఆత్మహత్య

ప్రభాత వార్త వాజేడు



మండల పరిధిలోని పేరూరు గ్రామానికి చెందిన తోట్ల గణేష్ (24) అనే యువకుడు గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం మృతునికి ఆరోగ్యం బాగాలేక ఎవరితో సరిగ్గా మాట్లాడకుండా ఏ పని చేయకుండా ఇంట్లో ఉంటె వాళ్ళ తండ్రి తోట్ల ఐలయ్య మందలించగా శుక్రవారం అర్ధ రాత్రి గంటలకు గడ్డి మందు తాగగా శనివారం ఉదయం తల్లి తండ్రులు గమనించి ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా మెరుగైన చికిత్స కోసం ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందాడు. గతంలో కూడా ఆత్మహత్య ప్రయత్నం చేసినట్లు మృతుని తల్లిదండ్రులు తెలిపారు మృతుడి తండ్రి తోట్ల ఐలయ్య పిర్యాదు మేరకు పేరూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఏటూరునాగారంలో నవంబర్ 03న ఐటీడీఏ ముట్టడి

**కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు**

వెంకటాపురం,ప్రభాతవార్త



ఐదు దశబ్దాలుగా ఆదిమతెగలను మహమ్మారి లాగా పట్టి పిడిస్తున్న కులాలను ఎస్టీ హోదా నుండి తొలిగించాలని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసింది. ఆదివారం జాక్ ఆధ్వర్యంలో వెంకటాపురం మండల కేంద్రంలో నీ ప్రభుత్వ విశ్రాంతి భవనం యందు ఐటీడీ ఏ ముట్టడి కి సంబంధించి కరపత్రాన్ని విడుదల చేసారు. లంబాడాల ఎస్టీ హోదాను రద్దు చేయాలనీ నవంబర్ 03 న ఏటూరునాగారం ఐటీడీ ఏ ముట్టడి కార్యక్రమం నిర్వహించ నున్నట్లు ఆదివాసీ జాక్ ప్రకటించింది. రాజ్యాంగ బద్ధత లేని లంబాడాలు ఎస్టీ హోదా లో కొనసాగడం కారణంగా ఆదివాసీల అస్తిత్వం పెను ప్రమాదం లోకి నెట్టి వేయబడుతోందని జాక్ నాయకులు ఆందోళన వ్యక్తం చేసారు. ఆధునిక సమాజానికి దూరంగా ఉండే ఆదిమ తెగలలో పట్టణ ప్రాంతాల్లో ఉంటూ వ్యాపార లక్షణాలు కలిగి, రాజకీయ సామాజిక చైతన్యం కలిగిన కులాలను కలపడం నాటి పాలకులు చేసిన చారిత్రాత్మక తప్పిదం అని వారు ఆదివాసీ జాక్ నాయకులు అయిన కొర్స నర్సింహ మూర్తి, పూనెం రాంచందర్ రావు, పూనెం సాయి, పర్శిక సతీష్ ఆరోపించారు. రాజ్యాంగ వ్యతిరేఖంగా ఎస్టీ హోదా అనుభవిస్తూ ఆదివాసులను విద్యా, ఉద్యోగాలకు దూరం చేస్తున్న లంబాడాలను తొలిగించే వరకు ఆదివాసీల పోరాటం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుందని తెలిపారు. నవంబర్ 3 న ఏటూరునాగారం ఐటీడీ ఏ ముట్టడి కార్యక్రమం పదివేల మంది ఆదివాసుల తో జరుగుతున్నట్లు తెలియజేసారు. వాజేడు, వెంకటాపురం, మంగపేట, ఏటూరునాగారం, తాడ్వాయి, కన్నయిగూడెం మండలాల నుండి ఆదివాసీలు అసంఖ్యాకంగా పాల్గొనున్నట్లు పేర్కొన్నారు. ఆదివాసీలు అంత వేలాదిగా తరలి వచ్చి ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ ప్రజలకు, ప్రజా స్వామిక వాదులకు, మేధావులకు, విద్యావంతులకు పిలుపునిచ్చారు. పూనెం ప్రతాప్, కుంజ మహేష్, చింత సోమరాజు, ఉండం ప్రసాద్, వాసం నారాయణ,కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తెమెట్టెల వితరణ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలంలోని సిరికొండ గ్రామంలో పాడిరైతు తడిచిన లత చంద్రయ్య కూతురు అర్పిత రఘు వివాహానికి కరీంనగర్ డెయిరీ వారు ఆదివారం పుస్తెమెట్టెలు అందజేశారు. కళ్యాణమస్తు పథకం ద్వారా ఆడబిడ్డ పెళ్ళికి పుస్తెమట్టెలు అందజేశామని రూట్ సూపర్ వైజర్ సతీష్ రెడ్డి తెలిపారు. సూపర్ వైజర్లు వెంకట్ రాంరెడ్డి, బాలయ్య, పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షుడు పయ్యావుల ఎల్లం తదితరులున్నారు.

## పశువుల అక్రమ రవాణా కి అడ్డుకట్ట

**పశువుల అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులు అరెస్ట్**

**పట్టుబడ్డ పశువులు గోశాలకు తరలింపు**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.



మల్లంపల్లి, నర్సంపేట క్రాస్ రోడ్ వద్ద 12 ఎద్దుల అక్రమ రవాణాకి పోలీసులు అడ్డుకట్ట వేశారు. విషయం పూర్వపరాలలోకి వెళితే ఉన్నతాధికారుల ఆదేశాల మేర ఆదివారం ఉదయం 5 గంటల ప్రాంతంలో మల్లంపల్లి నర్సంపేట క్రాస్ రోడ్డు మీదుగా వెళుతున్న వాహనాలలో పోలీసులు విస్తృత తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో TS24T9203 నెంబర్ గల బొలెరో వాహనంలో (గూడ్స్) మొత్తం 12 ఎద్దులు బంధించి ఉన్న విషయం పోలీసులు గుర్తించారు ఈ వాహనంలో ఉన్న డ్రైవర్ ను, ఎద్దులను తరలిస్తున్న వ్యక్తి మీతో సహా మొత్తం ఇద్దరు వ్యక్తులు బొలెరో వాహనంలో ఉన్నారు. ఈ ఎద్దులను అక్రమంగా తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ పశువులను గోశాలకు తరలించడం జరిగింది. పశువులను నిర్బంధంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై చట్ట ప్రకారం కేసు నమోదు చేసినట్టు ఎస్సై వెంకటేశ్వరావు తెలిపారు. ఈ వాహన తనిఖీలలో ములుగు ఎస్ హెచ్ ఓ సిహెచ్ వెంకటేశ్వర్రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంగపేట బీసీ ఐక్యవేధిక గ్రామ కమిటీ

**అధ్యక్షుడు కోడెల నరేష్.**

మంగపేట అక్టోబర్26, ప్రభాతవార్త.

మంగపేట మండల కమిటీ





ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు కోడెల నరేష్ ప్రధాన కార్యదర్శి ఎగ్గడి అర్జున్, కల్లాల రాంబాబు , తోట తిరుపతి, గాదె శ్రీనివాస్, రావులకొలను ఉజ్వల్ చారి అధ్యక్షతన మంగపేట బీసీ ఐక్యవేధిక నూతన గ్రామ కమిటీ వేయడం జరిగింది ఈ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగపేట గ్రామ అధ్యక్షులు గా చల్లా రాంకి , ప్రధాన కార్యదర్శి గా ఎర్రావుల రమేష్, ఉపాధ్యాక్షులుగా జవంగుల రవీంద్ర,చామకూరి కృష్ణ, మానుపల్లి వేణు, కార్యదర్శులు గా పుణ్యం భాస్కర్ లిక్కి రమేష్ రావుల రామస్వామి, సహాయ కార్యదర్శులుగా దాగం శ్యామ్ చిప్ప లక్ష్మీపతి ప్రచార కార్యదర్శిగా మాదాసి సంతోష్ పానం గౌరయ్య కర్రే రాజు కోశాధికారిగా బద్ది రఘు వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొండపర్తి సారయ్య మీడియా ఇన్చార్జిగా చిప్ప నరేష్ గౌరవ అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు పల్నాటి నరసయ్య తోట రమణ గౌరవ సలహాదారులుగా తోట తిరుపతి తునికి వీరరాఘవచారి నూనె లింగయ్య రావుల శ్రీను,కోడెపాక యాదగిరి,కొమరగిరి కేశవరావు,యూత్ విభాగం గగ్గురి మహేష్, సభ్యులు గా బొల్లె శ్రీను తోగు నరసింహారావు బద్ది సంతోష్ ఎర్రగుల సమ్మయ్య బద్ది వసంత్ కుప్ప నవీన్ కోల ఉదయ్ తిప్పని శ్రావణ్ ఈ సందర్బంగా మండల అధ్యక్షులు కోడెల నరేష్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో కమిటీలు వేస్తామని మంగపేట మండలం లో ఉన్నటువంటి బీసీ లు అందరూ ఈ కమిటీలకు సహకరించాలని కోరారు.

# మా బ్రతుకులు మారకున్న కనీసం మా రోడ్డు అయినా మార్చండి

కొండాపురం, జామ చెట్ల బావి గ్రామ ప్రజల మొర

మోత్కూర్ అక్టోబర్ 26 ప్రభాతవార్త :





మా గ్రామ ప్రజల తలరాతలు మార్చకున్న పర్వాలేదు కానీ, మా గ్రామానికి రావడానికి రోడ్డు రవాణా సౌకర్యం కల్పించాలని మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని జామ చెట్ల బావి, కొండాపురం గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులను అధికారులను వేడుకుంటున్నారంటే అతిశయోక్తి కాదు. స్వాతంత్రం సిద్ధించి 80 సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఈ రెండు గ్రామాల ప్రజలకు బీటీ రోడ్డు నిర్మాణం లేక పల్లెవెలుగు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నికల వచ్చినప్పుడు అన్ని పార్టీల నాయకులు ఉత్తర ప్రగల్భాలు పలికారు తప్ప రోడ్డు మాత్రం వేయలేకపోయారు. అంతేకాదు కనీసం రవాణా సౌకర్యం లేక పాఠశాల విద్యార్థులు, వృద్ధులు,గ్రామ ప్రజలు, నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రెండు గ్రామంలో ప్రజలు రెండు వేల వరకు ఉంటారు. ఎన్నికలు వచ్చినప్పుడు ప్రతిసారీ ప్రతి నాయకులు, రోడ్డు వేసినా కా గ్రామానికి వస్తావని చెప్పి ఓట్లు వేయించుకొని గెలిచిన తర్వాత కనీసం ఈ గ్రామాన్ని మొఖం చూడడం కూడా లేదని ప్రజలు వాపోతున్నారు. కొండాపురం,జామ చెట్ల బావి,గ్రామ యువకులు 100 కుటుంబాల వరకు రాజధానిలో నివాసం ఉంటున్నారు. పండుగలకు గాని ఇతర అవసరాలకు గ్రామానికి వచ్చినప్పుడు కాలినడక మార్గమే తప్ప ఎర్ర బస్సు చూసిన పాపాన పోలేదు. మోత్కూరు పట్టణ కేంద్రం నుండి నాలుగు కిలోమీటర్ల మేర ఉన్న ఈ గ్రామాల ప్రజలు ఖాళీ నడకన బంధువుల వాహనాల పైన గ్రామాన్ని చేరుకోవడం తప్ప గత్యంతరం లేదు. కనీసం ప్రైవేటు వాహనాలు కూడా నడవలేనంత లోతుగా ఈ రోడ్డు ఉన్నదంటే అతిశయోక్తి కాదు. నాలుగు కిలోమీటర్ల మేర లోతు గొయ్యిలు,ఉండి పాఠశాల బస్సులు, ఆటోలు, అడుపుతప్పిన సందర్భాలు కోకొల్లలు. అనేక సందర్భంలో ప్రమాదాలు జరిగాయి చినుకు పడితే చాలు రోడ్డుపైన నడవలేనంత హీన పరిస్థితి చెప్పులు నెత్తిలో పెట్టుకుని నడవాల్సిన పరిస్థితి వచ్చింది అంటే గ్రామాల ప్రజలు దుస్థితి అర్థమ వుతుంది.అధికారులను ప్రజా ప్రతినిధులను ఆరిపోస్తుంటారు. అధికారులు ప్రజాప్రతినిధులు ఈ గ్రామాల మొఖాన చూసిన పాపాన పోలేదు అని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. చినుకులు పడితే నడవలేని పరిస్థితి టూ వీలర్ పైన ప్రయాణించలేని పరిస్థితి గోడు చెప్పుకోవడానికి కూడా వీలు లేని పరిస్థితి కనీసం మా తలరాతలు మార్చకున్నా పర్వాలేదు కానీ, మా గ్రామానికి రోడ్డు వేసైనా మా బతుకులను మార్చాలని జామ చెట్ల బాయి,కొండాపురం గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు మేల్కొని మా గ్రామానికి రోడ్డు రవాణా సౌకర్యాలు వేయించాలని రెండు గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

## నరసింహాకి వెండి గిన్నె బహుకరణ

జాజిరెడ్డిగూడెం అక్టోబర్26 (ప్రభాత వార్త)



అర్వపల్లి లోని గోపాలపురం కు చెందిన దివంగత కానిస్టేబుల్ దావుల పెద్ద వీరప్రసాద్ జ్ఞాపకార్థం ఆయన భార్య దావుల శ్రీలత ఆదివారం అర్వపల్లి లోని యోగానందా లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి రూ 12 వేల విలువచేసే వెండి తీర్థం గిన్నెను దేవాలయ చైర్మన్ అని రెడ్డి రాజేందర్ రెడ్డి గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ మాజీ కోఆప్షన్ సభ్యుడు దావుల గోపాల్, దావుల లింగయ్య, మల్లికార్జున్ నవీన్ సోమయ్య, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల డ్రాకు ఏర్పాట్లు సిద్ధం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఉమ్మడి నల్గొండ జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపుకు నేడు జిల్లా కేంద్రాల్లో డ్రా తీయనున్నారు. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఉదయం 11 గంటలకు ఆయా జిల్లాల కలెక్టర్ చేతుల మీదుగా డ్రా తీయనున్నారు. దరఖాస్తుదారులంతా డ్రాకు హాజరుకానున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2620 మద్యం దుకాణాలకు95,137 దరఖాస్తులు వచ్చాయి. సూర్యాపేట జిల్లాలో 93 దుకాణాలకు 2,771 దరఖాస్తులు వచ్చాయి. నల్లగొండ జిల్లాలో 155 దుకాణాలకు 4,906 దరఖాస్తులు వచ్చాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 82 దుకాణాలకు 2776 దరఖాస్తులు వచ్చాయి. ఈనెల 23 వరకు దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. వాస్తవంగా ఈనెల 18న తుది గడువు కాగా దరఖాస్తులు తక్కువగా రావడంతో ప్రభుత్వము ఈనెల 23 వరకు గడువును పెంచి దరఖాస్తులను స్వీకరించింది. డ్రా పద్ధతిలో దుకాణాల కేటాయింపుకు

**నేడు జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా డ్రా**
**సూర్యాపేట జిల్లాలో 93 దుకాణాలు**
**నల్లగొండ జిల్లాలో 155 దుకాణాలు**
**యాదాద్రి భువనగిరి జిల్లాలో 82 దుకాణాలు**

# లక్కీ ఎవరిదో

.నేడు మద్యం దుకాణాలకు డ్రా

ఉదయం 11 గంటలకు ప్రారంభం

రాయగిరిలోని సోమ రాధాకృష్ణఫంక్షన్ హాల్లో ఏర్పాట్లు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

జిల్లాలో మద్యం దుకాణాల కోసంనిర్వహించే లక్కీ డ్రా తీసేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. భువనగిరి పట్టణ శివారులోని రాయగిరిపరిధిలో గల సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాలులో సోమవారం లాటరీ పద్ధతితో దుకాణాలను కేటాయిం చనున్నారు. కలెక్టర్ ఎం హనుమంతరావు సమక్షంలో ఈప్రక్రియ జరగనుంది.జిల్లాలో నాలుగు ఎక్సైజ్ సర్కిళ్ల పరిధిలో 82మద్యం షాపులు ఉండగా 2776 దరఖాస్తులువచ్చాయి.మద్యం దుకాణాల కోసం టెండర్లు వేసినవారు సోమవారం ఉదయం 10గంటలకేరాయగిరిలోని సోమరాధా కృష్ణ ఫంక్షన్ హాలుకు రావాలి. దరఖాస్తుదారులు తమ వెంట ఎంట్రీ పాస్ తీసుకొని రావాలి. లేనట్లయితేహాల్లోకి అనుమతించబడరని ఎక్సైజ్ శాఖ అధికారులు పేర్కొన్నారు.

# సామాజిక సేవ కార్యక్రమాల్లో దూసుకుపోతున్న ఎన్ఎస్ఎస్

శిబిరాల నిర్వహణతో ప్రత్యేక గుర్తింపు అందరి ప్రశంసలను పొందుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

నడిగూడెం, అక్టోబర్ 26, ప్రభాతవార్త



:సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ దూసుకుపోతుంది. జూనియర్ కాలేజీల్లో, డిగ్రీ కాలేజీల్లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రతి సంవత్సరం శీతాకాల శిబిరాలను నిర్వహించి సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. ప్రతి సంవత్సరం ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని సదరు గ్రామంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు మురుగు కాలువలను శుభ్రం చేయటం, భవనాలకు సున్నవేయడం, గ్రామాల్లో చెత్తాచెదారాన్ని తొలగించడం, పలు అంశాలపై ప్రజలను చైతన్య పరచడం, అవేర్నెస్ కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారు. నడిగూడెం ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు కూడా ప్రతి సంవత్సరం యూనిట్ ఆధ్వర్యంలో గ్రామాలలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తమదైన ముద్ర వేసుకుంటున్నారు.ఎన్.ఎస్.ఎస్ అనేది భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ పథకం. ఇంటర్ బోర్డు స్థాయిలో 11వ , 12వ తరగతి కళాశాల విద్యార్థులు ,డిగ్రీ, విశ్వవిద్యాలయ స్థాయిలో వివిధ ప్రభుత్వ నేతృత్వంలోని సమాజసేవా కార్యక్రమాలలో పాల్గొనడానికి అవకాశాన్ని అందిస్తుంది ఈ పథకం. లక్ష్యంతో పథకాన్ని అమలు చేస్తున్నారు.స్వచ్ఛంద సమాజ సేవ ద్వారా విద్యార్థి యువత వ్యక్తిత్వం స్వభావాన్ని అభివృద్ధి చేయడం పథకం ఉద్దేశం. విద్యను ఆర్జించే వయసులోని యువతి, యువకులలో సేవాభావం, దేశభక్తి,సామాజిక స్పృహను కల్పించేందుకు జాతిపిత మహాత్మా గాంధీ శతజయంతి సందర్భంగా 1969 సెప్టెంబర్ 24న జాతీయ సేవా పథకాన్ని కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా మొదలుపెట్టింది.1969 సంవత్సరంలో 37 విశ్వవిద్యాలయాలకే పరిమితమైన ఈ పథకంప్రస్తుతం 657కు పైగా విశ్వవిద్యాలయ పరిధిల్లో 38 లక్షల 74 వేల మంది వాలంటీర్లతో కొనసాగుతుంది.ఎన్.ఎస్.ఎస్ నేతృత్వంలోని సమాజ సేవ ద్వారా దేశానికి సేవ చేయాలని ఎంచుకునే యువ స్వచ్ఛంద సేవకులు ఎన్ఎస్ఎస్ బ్యాడ్జిను గర్వంగా పేదవారికి సహాయం చేయడం పట్ల బాధ్యతాయుతంగా ధరిస్తారు. ఎన్ఎస్ఎస్ బ్యాడ్జిలోని 8 బార్(స్పోక్స్)లను కలిగి ఉన్న కోణార్క చక్రం రోజులోని 24 గంటలను సూచిస్తుంది. ఇది ధరించిన వ్యక్తి దేశ సేవ కోసం 24 గంటలు సిద్ధంగా ఉండాలని గుర్తుచేస్తుంది. బ్యాడ్జిలోని ఎరుపు రంగు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రదర్శించే శక్తి స్ఫూర్తిని సూచిస్తుంది. నీలం రంగు మానవజాతి సంక్షేమం కోసం తన వంతు కృషి చేయడానికి సిద్ధంగా ఉన్న విశ్వాసాన్ని సూచిస్తుంది. నా కోసం కాదు నీకోసమే (నాట్ మీ బట్ యు) ఎన్ఎస్ఎస్ నినాదం.గ్రామాల దత్తత (ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా వెనుకబాటు ఉన్న గ్రామాలను ఎంపిక చేస్తారు) ఆ గ్రామాలలో ఏడు రోజులపాటు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తారు. అంతేకాక రెగ్యులర్ యాక్టివిటీస్, ప్రత్యేక శిబిరాలు, ఎన్ఎస్ఎస్ ప్రీ రిపబ్లిక్ డే క్యాంపు, ఎన్ఎస్ఎస్ రిపబ్లిక్ డే క్యాంపు, జాతీయ సమైక్యత శిబిరాలు, జాతీయ సహస శిబిరాలకు ప్రతిభ చూపిన విద్యార్థినీ విద్యార్థులను ఎంపిక చేసి ఈ కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించడం జరుగుతుంది. ఇవి ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు.వ్యక్తిగత క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, మంచి నాయకత్వ లక్షణాలు, శ్రమ విలువ, సర్దుబాటు స్వభావాలు అంతేకాక కేరింగ్, షేరింగ్, డేరింగ్ వంటి మంచిలక్షణాలు మరియు తల్లి, ఉపాధ్యాయుడు, ప్రకృతి వీటి పట్ల సేవా దృక్పథాలు అలవాడతాయి. నడిగూడెం జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ విజయ నాయక్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు కర్నాటి శ్రీధర్, డాక్టర్ జాన్ పాష ఎన్ఎస్ఎస్ విద్యార్థులను చైతన్య పరుస్తూ ప్రోత్సహిస్తూ గ్రామాల్లో యూనిట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను చేపడుతూ అందరి ప్రశంసలను పొందుతున్నారు. శీతాకాల శిబిరాలు పూర్తికాగానే విద్యార్థులకు సర్టిఫికెట్లను కూడా అందజేస్తారు. ఈ సర్టిఫికెట్లు భవిష్యత్తులో ఉన్నత చదువులకు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఎన్ఎస్ఎస్ యూనిట్ లక్ష్యాలు, ప్రయోజనాలను విద్యార్థులకు వివరిస్తూ ఎక్కువమంది విద్యార్థులు యూనిట్ లో చేరేలా లెక్చరర్లు చైతన్య పరుస్తున్నారు.



## కొలనుపాక హై లెవెల్ బ్రిడ్జ్ ఎక్కడ..?

- కానీ ప్రమాదాలే హై లెవెల్..
- 20 నెలలుగా నిధులు సిద్ధం
- వంతెన పనులు మాత్రం శూన్యం

**ఆలేరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**



కొలనుపాక హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టక పోవడంతో ప్రమాదాలు జరిగి ప్రాణాపాయ పరిస్థితులు జరుగుతున్నప్పటికీ అధికారులు,ప్రజా ప్రతినిధులు చూస్తు పట్టించు కోవడం లేదని పలువురు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిద్దిపేట, బచ్చన్నపేట వెళ్లే ప్రయాణికులకు, కొలనుపాక ప్రజల రాకపోకల కు ప్రధాన రహదారి గా ఈ మార్గం ఉంది. నాలుగు సంవత్సరాల క్రితం గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.4.5 కోట్లతో లో లెవెల్ వంతెనకు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం మారిన తరువాత ఈ మార్గానికి హై లెవెల్ బ్రిడ్జి అవసరమని గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం రూ.7.50 కోట్లు మంజూరు చేసింది. కానీ.. నిధులు ఉన్నా, నిర్ణయాలు తీసుకున్నా 20 నెలలుగా హై లెవెల్ బ్రిడ్జి పనులు ఒక్క అడుగు కూడా ముందుకు కొనసాగడం లేదని వాహనదారులు,పలువురు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాగు పైనే రహదారి.. ప్రయాణమే ప్రాణాల పరీక్షలే ఏటా వర్షాలు ప్రారంభం కాగానే ఈ రహదారి వాగుగా మారిపోతుంది.వాగు ఉధృతంగా ప్రవహిస్తే వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ వాగు ఉధృతంగా ప్రవహిస్తున్న సందర్భాల్లో పలుసార్లు కార్లు,బైక్‌లు వాగులో కొట్టుకుపోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి.రోడ్డుకు ఇరుపక్కల సమాంతరంగా ఉండి రక్షణ గోడలు లేక పోవడంతో నీరు ప్రవహిస్తున్న క్రమంలో వాహనాలు అదుపుతప్పి వాగులో పడి వాహన చోదకులు గాయాలు అయిన సందర్భాలు వున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం, రోడ్లు భవనాల శాఖ మంత్రి తక్షణమే స్పందించి బ్రిడ్జి పనులు ప్రారంభం చేయాలని స్థానిక ప్రజలు, ప్రయాణికులు కోరుకుంటున్నారు.





"నాలుగు ఏళ్ల క్రితం బ్రిడ్జి అంటారు, శంకుస్థాపన చేస్తారు..కానీ పని మాత్రం కనిపించడంలేదు. వాగు వస్తే వెళ్లాలంటే గుండె బరువెక్కిపోతుంది. నిజంగా మా ప్రాణాలే పణం.మాజీ సర్పంచ్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి"

"వర్షాలు వస్తే రెండు నెలలపాటు రహదారి మూసుకుపోతుంది.పెద్ద వాహనాలు జారి పడడం, బైక్‌లు కొట్టుకుపోవడం మాకు కొత్తేమీ కాదు. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం మొదలు పెట్టాలి .అరె మల్లేశం, పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్."

# సామాజిక సేవ కార్యక్రమాల్లో దూసుకుపోతున్న ఎన్ఎస్ఎస్

- శిబిరాల నిర్వహణతో ప్రత్యేక గుర్తింపు
- అందరి ప్రశంసలను పొందుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

**నడిగూడెం, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**



సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ దూసుకుపోతుంది. జూనియర్ కాలేజీల్లో, డిగ్రీ కాలేజీల్లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రతి సంవత్సరం శీతాకాల శిబిరాలను నిర్వహించి సేవాకార్యక్రమాలను చేవడుతున్నారు. ప్రతి సంవత్సరం ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని గ్రామంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు మురుగు కాలువలను శుభ్రంచేయటం, భవనాలకు సున్నవేయడం,గ్రామాల్లో చెత్తాచెదారాన్ని తొలగించడం,పలు అంశాలపై ప్రజలను చైతన్య పరచడం, అవేర్నెస్ కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారు. నడిగూడెం ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు కూడా ప్రతి సంవత్సరం యూనిట్ ఆధ్వర్యంలో గ్రామాలలో సామాజికసేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తమదైన ముద్ర వేసుకుంటున్నారు.ఎన్.ఎస్.ఎస్ అనేది భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ పథకం. ఇంటర్ బోర్డు స్థాయిలో 11వ,12వ తరగతి కళాశాలల విద్యార్థులు,డిగ్రీ,విశ్వవిద్యాలయ స్థాయిలో వివిధ ప్రభుత్వ నేతృత్వంలోని సమాజసేవా కార్యక్రమాలలో పాల్గొనడానికి అవకాశాన్ని అందిస్తుంది ఈ పథకం.లక్ష్యంతో పథకాన్ని అమలు చేస్తున్నారు. స్వచ్ఛంద సమాజ సేవ ద్వారా విద్యార్థి యువత వ్యక్తిత్వం స్వభావాన్ని అభివృద్ధి చేయడం పథకం ఉద్దేశం. విద్యను ఆర్జించే వయసులోని యువతి, యువకులలో సేవాభావం, దేశభక్తి,సామాజిక స్పృహను కల్పించేందుకు జాతిపిత మహాత్మా గాంధీశతజయంతి సందర్భంగా 1969 సెప్టెంబర్ 24న జాతీయ సేవా పథకాన్ని కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా మొదలుపెట్టింది.1969 సంవత్సరంలో 37 విశ్వ విద్యాలయాలకే పరిమితమైన ఈ పథకం ప్రస్తుతం 657కు పైగా విశ్వవిద్యాలయ పరిధిల్లో 38 లక్షల 74 వేల మంది వాలంటీర్లతో కొనసాగుతుంది. ఎన్.ఎస్.ఎస్ నేతృత్వంలోని సమాజ సేవ ద్వారా దేశానికి సేవ చేయాలని ఎంచుకునే యువ స్వచ్ఛంద సేవకులు ఎన్ఎస్ఎస్ బ్యాడ్జిను గర్వంగా పేదవారికి సహాయం చేయడం పట్ల బాధ్యతాయుతంగా ధరిస్తారు. ఎన్ఎస్ఎస్ బ్యాడ్జి లోని 8 బార్ (స్పోక్స్)లను కలిగి ఉన్న కోణార్క చక్రం రోజులోని 24 గంటలను సూచిస్తుంది. ఇది ధరించిన వ్యక్తి దేశ సేవ కోసం 24 గంటలు సిద్ధంగా ఉండాలని గుర్తుచేస్తుంది. బ్యాడ్జిలోని ఎరుపు రంగు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రదర్శించే శక్తి స్ఫూర్తిని సూచిస్తుంది. నీలం రంగు మానవజాతి సంక్షేమం కోసం తన వంతు కృషి చేయడానికి సిద్ధంగా ఉన్న విశ్వాసాన్ని సూచిస్తుంది. నా కోసం కాదు నీకోసమే (నాట్ మీ బట్ యు) ఎన్ఎస్ఎస్ నినాదం.గ్రామాల దత్తత ప్రోత్స హించడం జరుగుతుంది. ఇవి ప్రతి సంవత్సరంనిర్వహిస్తా రు. వ్యక్తిగత క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, మంచి నాయకత్వ లక్షణాలు, శ్రమ విలువ, సర్దుబాటు స్వభావాలు అంతేకాక కేరింగ్, షేరింగ్, డేరింగ్ వంటి మంచిలక్షణాలు మరియు తల్లి, ఉపాధ్యాయుడు, ప్రకృతి వీటి పట్ల సేవా దృక్పథాలు అలవాడతాయి.నడిగూడెం జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ విజయనాయక్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు కర్నాటి శ్రీధర్, డాక్టర్ జాన్ పాష ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ను చైతన్య పరుస్తూ ప్రోత్సహిస్తూ గ్రామాల్లో





(ఆర్థికంగా,సామాజికంగా,విద్యాపరంగా వెనుక బాటు ఉన్న గ్రామాలను ఎంపిక చేస్తారు) ఆ గ్రామాలలో ఏడు రోజులపాటు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తారు. అంతేకాక రెగ్యులర్ యాక్టివిటీస్, ప్రత్యేక శిబిరాలు, ఎన్ఎస్ఎస్ ప్రీ రిపబ్లిక్ డే క్యాంపు, ఎన్ఎస్ఎస్ రిపబ్లిక్ డే క్యాంపు, జాతీయ సమైక్యత శిబిరాలు, జాతీయ సహస శిబిరాలకు ప్రతిభ చూపిన విద్యార్థినీ విద్యార్థుల ను ఎంపికచేసి ఈ కార్యక్రమాల లో పాల్గొ నే లా యూనిట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను చేపడుతూ అందరి ప్రశంసలను పొందుతున్నారు. శీతాకాల శిబిరాలు పూర్తికాగానే విద్యార్థులకు సర్టిఫికెట్లను కూడా అందజేస్తారు. ఈ సర్టిఫికెట్లు భవిష్యత్తులో ఉన్నత చదువులకు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఎన్ఎస్ఎస్ యూనిట్ లక్ష్యాలు, ప్రయోజనాలను విద్యార్థులకు వివరిస్తూ ఎక్కువమంది విద్యార్థులు యూనిట్ లో చేరేలా లెక్చరర్లు చైతన్య పరుస్తున్నారు.

## కూతురు జన్మదినం పురస్కరించుకొని 112 వ, సారి వెంకన్న రక్తదానం

**రాజాపేట,అక్టోబర్ 26,ప్రభాతవార్త:**



రాజాపేట మండలం నమిల గ్రామానికి చెందిన ఆదర్శ రైతు,ఆత్మ డివిజన్ చైర్మన్, ఉత్తమ అవార్డు గ్రహీత మేక వెంకటేశ్వర్ రెడ్డి తన కూతురు మేక సుప్రజా రెడ్డి జన్మదినం ఈనెల 28వ తేదీ పురస్కరించుకొని 112 వ, సారి రక్తదానం చేశారు. పోలీసు అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని భువనగిరిలో నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో మేక వెంకటేశ్వర రెడ్డి రక్తదానం చేయగా పోలీసు ఉన్నతాధికారులు ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

**ఆలేరు, అక్టోబర్ 26,ప్రభాతవార్త:**



ఆలేరు మండలం బైరాం నగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నంద మహేందర్ కుమారుడు నంద క్రాంతి, దీక్షిత, వివాహము ఆదివారం ఇమ్మిడి నరసింహారెడ్డి గార్డెన్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బహదూర్‌పేట బిఆర్ఎస్ నాయకులు వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,మాజీ మార్కెట్ డైరెక్టర్ కుండె సంపత్, మాజీ కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, పి ఏ సి ఎస్ డైరెక్టర్ కుళ్ళ సిద్దులు,వెంకటేష్,దొంతుల ఎల్లేష్,కుళ్ళ వెంకటేష్,పల్లె మహేష్, సంగి నాగరాజు, దొంతుల సరేష్,రాంనర్సయ్య, రాయపురం శేఖర్, సుధాకర్, జగన్, జోగు భాస్కర్, మంచాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల నాగఫణి శర్మచే విష్ణు పురాణ ప్రవచనం

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో కొండపైన ఆదివారం రాత్రి కార్తీక మాసం పురస్కరించుకొని డాక్టర్ మాడుగుల నాగఫణి శర్మచే విష్ణు పురాణ దివ్య ప్రవచన కార్యక్రమం జరిగింది. భక్తజనులు అధిక సంఖ్యలో కార్యక్రమం లో పాల్గొన్నారు.అంతకుముందు ప్రధాన ఆలయంలో మణవాళ మహాముని తిరునక్షత్రము పురస్కరించుకుని ఉదయము స్నపన తిరుమంజన అభిషేకము,ఆ తరువాత సేవాకాలము జరిగింది. సాయంత్రం పురప్పాడ్ సేవలో అధ్యాపక స్వాములతో తిరుమాడా వీధులలో విహరించిన అనంతరం ఆలయముఖ మంటపమునందు సేవాకాలము జరిగింది.ఇందులో అర్చకబృందం అధికారులు పాల్గొన్నారు.ఆదివారం వివిధ కైంకర్యాల ద్వారా దేవస్థానానికి 52, 37,284 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు చెప్పారు.